నేటి దినపత్రిక సూర్య
అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్
మంగళవారం 30 జనవరి 2024 పేజీలు 11

## నాది విజన్

# జగన్‌ది పాయిజన్

- గంజాయి సరఫరాలో ఏపీని నంబర్ వన్
- రివర్స్ నిర్ణయాలతో రివర్స్ పాలన సీఎం జగన్ మార్క్
- వచ్చే ఎన్నికల్లో పౌరుషాన్ని చూపించాలి
- తిరుగులేని మెజార్టీతో టీడీపీని గెలిపించాలి
- ప్రభుత్వంపై ధ్వజమెత్తిన చంద్రబాబు
- వడ్లమూడి సభలో మాట్లాడిన చంద్రబాబు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో, మేజర్ న్యూస్ :** వచ్చే ఎన్నికల్లో పొన్నూరు ప్రజలు తమ పౌరుషాన్ని చూపించాలని.. టీడీపీని తిరుగులేని మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కోరారు. పిల్లలు, తెలుగుజాతి భవిష్యత్తును కాపాడుకోవాల్సిన బాధ్యత ఈ ప్రజలపై ఉందన్నారు. పల్నాడు జిల్లా పొన్నూరులో నిర్వహించిన 'రా.. కదలిరా' బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.

"జగన్ మార్క్ అంటూ కొత్త నాటకాలకు సీఎం తెరలేపారు. విద్యుత్ బిల్లులు, పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెంచడం, రాష్ట్రంలో 24 శాతం నిరుద్యోగం, రివర్స్ నిర్ణయాలతో రివర్స్ పాలన.. ఇదీ సీఎం జగన్ మార్క్. గంజాయి సరఫరాలో ఏపీని నంబర్ వన్ చేశారు. ఈ ఘనతా ఆయనకే దక్కుతుంది. డ్వాక్రా మహిళలతో పొదుపు చేయించడం, పేద పిల్లల కోసం విదేశీ విద్య అందించడం, దీపం పథకం కింద

2లో



## అవనిగడ్డలో వేడెక్కుతున్న

# రాజకీయం



40 సంవత్సరాలుగా అభివృద్ధి చెందని అవనిగడ్డ ప్రధాన రహదారి

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలకు మరో 75 రోజుల కాల వ్యవధి ఉండటంతో అవనిగడ్డ నియోజకవర్గంలో రాజకీయం వెడెక్కింది. అధికార ప్రతి పక్ష నేతలు నియోజకవర్గాన్ని మేమే అభివృద్ధి చేశాం అంటే మిగతా 2లో...



## ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో..

# ఎదురుదెబ్బ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో, మేజర్ న్యూస్ :** ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో ఏపీ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. మిగతా 2లో...

## అనుకున్న లక్ష్యాలను

# సాధించండి

దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది

జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు 2



(మొదటిపేజీ తరువాయి)

## ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో ఏపీ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ

టీడీపీ అధినేత చంద్రబాబు ముందస్తు బెయిల్ రద్దుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. ఇదే కేసులో సహ నిందితులపై ఉన్న ఉత్తర్వులు చంద్రబాబుకూ వర్తిస్తాయని స్పష్టం చేసింది. "2022లో ఈ కేసుపై ఎస్ఎల్‌పీ దాఖలైంది. అందువల్ల 17ఏ నిబంధన వర్తిస్తుందా?" అని సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. విభిన్న అభిప్రాయాలతో ఇచ్చిన తీర్పునకు, ఈ కేసుకూ సంబంధం ఉందా? అని ఆరా తీసింది. పలు ఐపీసీ సెక్షన్లు కూడా ఈ కేసుపై ఉన్నాయని ఏపీ ప్రభుత్వ తరఫు న్యాయవాది వివరించారు. సెక్షన్ 420 కింద కూడా దర్యాప్తు జరుగుతోందని కోర్టు దృష్టికి తీసుకెళ్లగా.. ఆ సెక్షన్ ఎలా వర్తిస్తుందని ధర్మాసనం అడిగింది. చంద్రబాబుకు సంబంధించి సుప్రీం కోర్టులో ఉన్న ఇతర కేసుల వివరాలను కోరగా ఆయన తరఫు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా ధర్మాసనానికి అందజేశారు. అన్ని వివరాలు పరిశీలించిన న్యాయస్థానం.. మిగతా కేసుల్లో సాధారణ బెయిల్ కూడా మంజూరైంది కదా అని వ్యాఖ్యానించింది. కొన్ని కేసుల్లో సాధారణ బెయిల్, మరికొన్ని కేసుల్లో ముందస్తు బెయిల్ వచ్చిందని ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. సహనిందితులు బెయిల్‌పై ఉన్నప్పుడు చంద్రబాబు కూడా బయటే ఉంటే నష్టమేంటని ధర్మాసనం ప్రశ్నించింది.

## అనుకున్న లక్ష్యాలను సాధించండి

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** దివ్యాంగులకు ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆత్మస్థైర్యం, విశ్వాసంతో ముందుకు వెళ్లి అనుకున్న లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అన్నారు. విభిన్నప్రతిభావంతుల వయోవృద్ధుల సహాయసంస్థ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య స్పందన సమావేశ మందిరంలో అర్హులైన 11 మంది విభిన్నప్రతిభావంతులకు 1,57,000 విలువైన ట్రై సైకిళ్ళు, లాప్ టాప్ లను జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ సీఎం జగన్ విభిన్నప్రతి భావంతుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని దీనిలో భాగంగా విభిన్నప్రతిభావంతులకు అవసరమైన ఉపకరణాలు ట్రై సైకిళ్ళు, లాప్ టాప్‌లను పంపిణి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. శారీరక వైకల్యం అనేది జీవనానికి అడ్డంకి కాకుడదని వారికి మరింత తోడ్పాటు అందిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విభిన్నప్రతిభావంతుల సంక్షేమానికి అందిస్తున్న సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విభిన్న ప్రతిభావంతులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి సకలాంగులకు ధీటుగా అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. ఉపకరణాలకు వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసి ఉచితంగా ఉపకరణాలు పంపిణి చేస్తున్నామన్నారు. వికలాంగులకు కృత్రిమ అవయవాలు, అవసరమైన వారికీ వినికిడి యంత్రాలు, బదిరి, మూగ విద్యార్థులకు లాప్టాప్లు, టచ్ ఫోన్లను, ఉపకరణాలు పంపిణీతో పాటు బ్యాంకుల నుండి రుణాలు అందిస్తున్నామన్నారు. దివ్యాంగులలో ఆత్మస్థైర్యం నింపేలా క్రీడా పోటీలు, బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ ద్వారా వారి సం క్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు తెలిపారు. ఒక్కొక్కటి రూ.6,500లు విలువగలిగిన మూడు చక్రాల ట్రై సైకిళ్లను 8 మందికి, ఒక్కొక్కటి రూ.35 వేల విలువగలిగిన లాప్ టాప్ లను ముగ్గురు లబ్దిదారులకు కలెక్టర్ పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో ఏడుగు రు హిజ్రాలకు గుర్తింపు కార్డులను కలెక్టర్ ఢిల్లీరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో విభిన్నప్రతిభావంతుల వయోవృద్ధుల సహాయ సంస్థ జిల్లా మేనేజర్ వి. కామరాజు ఉన్నారు.

# నాది విజన్.. జగన్‌ది పాయిజన్





(మొదటిపేజీ తరువాయి)

ఉచితంగా గ్యాస్ సిలిండర్ పంపిణీ చేయడం, రైతు బిడ్డలను లక్షాధికారులను చేయడం తెలుగుదేశం పార్టీ మార్క్. నాది విజన్ అయితే.. జగన్‌ది పాయిజన్.

**టీడీపీతోనే అమరావతికి పూర్వ వైభవం..**

అమరావతి రాజధాని నిర్మాణం పూర్తి అయిఉంటే ఈ ప్రాంతం అభివృద్ధి చెందేది. దేశంలోని టాప్–10 వర్సిటీలు, స్కూళ్లు రాష్ట్రానికి తీసుకురావాలని అనుకున్నాం. అమరావతి రాజధానిని జగన్ నాశనం చేశారు. టీడీపీ కట్టిన ఇళ్లకు మాత్రం వైకాపా రంగులు వేసుకున్నారు. అమరావతికి పూర్వ వైభవం కేవలం టీడీపీతోనే సాధ్యపడుతుంది. యువతకు ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత నేను తీసుకుంటా. రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొచ్చి ఐదేళ్లలో 20 లక్షల మం దికి ఉపాధి కల్పించడమే నా లక్ష్యం. ప్రజలకు బంగారు భవిష్యత్తు అందిస్తా



**మేము సైతం సిద్ధంగా ఉన్నాం..**

ఉద్యోగులు, పింఛనుదారులకు రూ.20 వేల కోట్లు, గుత్తేదారులకు రూ.95 వేల కోట్లు బకాయిలు పెట్టారు. ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టారు. పోలీసులు పారదర్శకంగా పనిచేయకపోతే ప్రమాదం వస్తుంది. తప్పుడు పనులను సమర్థించిన వారిని వదిలే ప్రసక్తే లేదు. పోలీసుల న్యాయమైన సమస్యలు పరిష్కరిస్తాం. ప్రస్తుతం రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. పేదరికం లేని సమాజాన్ని చూడాలనేది నా ఆశయం. వైకాపా నేతలు 'సిద్ధం' పేరుతో ప్రజల ముందుకు వస్తున్నారు. అభివృద్ధి జరగాలంటే వైకాపాను లేకుండా చేయాలి.

ఆ పార్టీని భూస్థాపితం చేసేందుకు మేమూ సిద్ధంగా ఉన్నాం. అందరం కలిసి పోలవరం, అమరావతిని పూర్తి చేసుకుందాం" అని చంద్రబాబు అన్నారు. పొన్నూరు ఎమ్మెల్యే కిలారు రోశయ్యను చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. చేబ్రోలు మండలంలో క్వారీలు తవ్వి కోట్ల రూపాయల అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. గుంటూరు జిల్లాలోని పలు నియోజవర్గాల నుంచి పెద్ద ఎత్తున టీడీపీ, జనసేన కార్యకర్తలు తరలివచ్చారు. సభకు సంఘం డైరీ ఛైర్మన్, పొన్నూరు మాజీ ఎమ్మెల్యే ధూళి నరేంద్ర కుమార్ అధ్యక్షత వహించారు. ప్రత్తిపాడు, గుంటూరు తూర్పు, గుంటూరు పశ్చిమ, తాడికొండ, మంగళగిరి, తెనాలి, పొన్నూరు నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వచ్చారు.

# అవనిగడ్డలో వేడెక్కుతున్న రాజకీయం





40 సంవత్సరాలుగా అభివృద్ధి చెందని అవనిగడ్డ ప్రధాన రహదారి

(మొదటిపేజీ తరువాయి)

మేమే అభివృద్ధి చేశాం అని ఎవరికి వారే గొప్పలు చెప్పుకుంటున్నారు. నిజానికి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాం అనే మాట ఎవరు చెప్పిన అది ఉత్తమాటే... కాంగ్రెస్, తెలుగుదేశం, వైసీపీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రులుగా పరిపాలన సాగించారు. కానీ నియోజకవర్గంలో 2 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నప్పటికి ఎంతో భవిష్యత్తు ఉన్న యువతకు మాత్రం భరోసా ఇవ్వలేకపోయారు. ఏదో కొద్దో గొప్పో వచ్చిన నిధులతో ప్రభుత్వ భవనాలు, రహదార్లను మాత్రం అభివృద్ధి చేసిన నేతలు మేం చేశాం అంటే మేం చేశాం అని గొప్పలు మాత్రం చెప్పుకుంటున్నారని నియోజకవర్గ ప్రజలు బహాటంగానే అధికార ప్రతిపక్ష పార్టీలను విమర్శిస్తున్నారు. దీనికి తోడు గత ప్రభుత్వంలోనే అక్రమదందాలు జరిగాయని అధికార పక్షం, ఎన్నడూ జరగని విధంగా ఈ ఐదు సంవత్సరాలలో అక్రమ దందాలు తోడు, ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారంటూ అధికార ప్రతిపక్ష నాయకుల విమర్శలు అవనిగడ్డలో కాక రేపుతున్నాయి. ఇప్పటికే ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకులు తమ వంతు అభివృద్ధి చేయడం జరిగిందని విమర్శించడం కాదని ఇది ప్రతి ఒక్కరూ తెలుసుకోవలసిన విషయం అని అధికార పక్షం చెప్పుకుంటూ వస్తుంది. అవనిగడ్డ నియోజకవర్గం కేవలం ఒక్క వ్యవసాయం మీదే ఆధారపడి ఉంది. నియోజకవర్గంలో ఏ విధమైన ఫ్యాక్టరీలు కానీ, కర్మాగారాలు కానీ మచ్చుకైనా కనిపించవు. ఆ దిశగా ఇప్పటివరకు పాలించిన పాలకులు ఆలోచన కూడా చేయలేదనేది జగమెరిగిన సత్యం. కర్మాగారాలు, ఫ్యాక్టరీలు నెలకొల్పితే స్థానికులకు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉండేవి. చల్లపల్లి మండలం లక్ష్మీపురంలో కెసిపి వారి షుగర్ ఫ్యాక్టరీ కూడా మూతవేయడంతో ఉన్న కొద్దిపాటి ఉపాధి అవకాశాలు కూడా కనుమరుగయ్యాయి. నియోజకవర్గ ప్రధాన కేంద్రం అయిన అవనిగడ్డలో సైతం ఏ విధమైన చిన్న చిన్న కుటీర పరిశ్రమ వంటి వాటిని కూడా నెలకొల్పలేకపోవడం దురదృష్టకరం. అవనిగడ్డ పట్టణంలో జనాభా పెరుగుతున్న దానికి తగ్గట్టుగా శుభకార్యాలు జరిగే సమయంలో వాహనాల పార్కింగ్ కూడా స్థలాన్ని కేటాయించలేక పోవడం అవనిగడ్డ ప్రధాన రహదారి సైతం డబల్ రోడును అభివృద్ధి చేయలేని నేతలు మేమే అభివృద్ధి చేశాం అని చెప్పుకోవడం సిగ్గుచేటు. నిజానికి మా ప్రభుత్వంలో అభివృద్ధి జరిగింది మేమే యువతకు ఉపాధి కల్పించాం లేక మేమే వేల ఎకరాలను సాగులోనికి



మూతపడిన షుగర్ ఫ్యాక్టరీ

తీసుకువచ్చాం అని చెప్పుకునే నేతలు మాత్రం కరువయ్యారు. చల్లపల్లి మండలం లక్ష్మీపురంలో ఉన్న షుగర్‌ఫ్యాక్టరీ 2020 డిసెంబరు 11 న షట్ డౌన్ ప్రకటన వెలువడినప్పటికి అధికార పార్టీలో ఉన్న వైసీపీ కానీ, ఎం.ఎల్.ఎ కానీ ఆ నేతలు కానీ ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ కానీ ఆ విషయంపై పోరాటం చేసి ఉన్న ఒకే ఒక్క కర్మాగారాన్ని నిలుపుకోలేకపోయారు. ఈ నేతలు నేడు మేమే అభివృద్ధి చేశాం అవనిగడ్డను అంటూ విమర్శ ప్రతివిమర్శలు చేసుకోవడం మాత్రం సర్వసాధారణం అయినది. గత ప్రభుత్వంలో ఓటమిపాలయిన మండలి బుద్ధప్రసాద్ గత రెండు సంవత్సరాలుగా రైతు సమస్యలపై స్పందిస్తూ సత్యాగ్రహ దీక్ష, ఆమరణ నిరాహార దీక్షలకు పిలుపునిస్తూ ప్రజల్లోకి వస్తున్నారు. 2022 అక్టోబర్ 14 వ తేదిన కోడూరులో రైతుల కోసం దర్నాకు పిలుపు నివ్వడం 2022 ఫిబ్రవరి 27 న చింతలమడ రోడ్డు ప్రమాద బాధితుల కోసం చల్లపల్లిలో ఒక్క రోజు దీక్ష, ఏప్రిల్ 20 వ తేదిన మోపిదేవి రెవెన్యూ కార్యాలయం వద్ద రైతుల కోసం దర్నా, జూన్ 17 న దివిసీమలోని అక్రమ త్రవ్వకాలపై నాగాయలంక రెవెన్యూ ముట్టడి వంటి కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. 2023 జులై 29 వ తేది శనివారం పులిగడ్డ ఆక్విడెక్టును పరిశీలించి ఆక్విడెక్టు వినియోగం ప్రశ్నార్థకంగా మారిందని ఆగష్టు 24 వ తేది లోపు ఆక్విడెక్టు మరమత్తులు నిర్వహించాలని లేకుంటే ఆక్విడెక్టు వద్దే 25న ప్రజా సత్యాగ్రహ దీక్ష చేపడతానని పిలుపునివ్వడం జరిగింది. ఇప్పటి వరకు ఈ రెండు పార్టీ నాయకులు ఈ విధంగా ఉండగా గత సంవత్సర కాలంగా ప్రజల్లోనికి చొచ్చుకుపోతున్న జనసేన పార్టీ నేతలు మాత్రం ప్రజా సమస్యలు తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ఒంటరి పోరులో మేం అధికారం చేపడితే నియోజకవర్గాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి చేస్తాం అంటూ యువతకు ఉపాధి కల్పిస్తాం అంటూ చెబుతూ ప్రజల్లోకి దూసుకుపోతున్నారు. వీటితో పాటు ఉచిత ఇసుక పంపిణీ, 25 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్,యువతను యువ పారిశ్రామిక వేత్తలుగా మార్చేందుకు ఉపాధి కల్పించేలా ఆర్థిక సహాయ తోడ్పాటు, రైతులకు మద్దతు ధర కల్పించడం, పంట కాలువ నిర్మాణం వంటివి ప్రజలకు ఉపయోగపడేలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపడతాం అంటూ అవనిగడ్డ గ్రామంలోని ఇంటింటికి వెళ్ళి కరపత్రాలను పంపిణీ చేస్తూ అధికార పక్షం చేస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను ప్రజలకు తెలియచేశారు. చంద్రబాబు నాయుడు అరెస్టుతో జనసేన, తెలుగుదేశం పార్టీలు పొత్తు కుదరటంతో గత 4 నెలలుగా ఉమ్మడి పోరాటం అధికార పార్టీపై తమదైన శైలిలో చేస్తూ మిచాంగ్ తుఫాన్‌లో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలంటూ పెద్ద ఎత్తు ఎత్తున నిరసనలు తెలియచేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు ఏ పార్టీని ఆదరిస్తారో వేచి చూడాలి.

# గర్భస్థ శిశువును కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

## జిల్లా వైద్యారోగ్య శాఖాధికారిణి డాక్టర్ గీతాబాయి

## డయోగ్నస్టిక్ టెస్టింగ్ సెంటర్లను తనిఖీ చేయాలని ఆదేశం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** గర్భస్థ శిశువును కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉన్నదని గర్భస్రావాలు, జిల్లాలో భ్రూణ హత్యలు నివారించాలని, గర్భస్థ శిశువులను కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ జీ. గీతాబాయి హెచ్చరించారు. జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశాన్ని సోమవారం జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ జీ. గీతాబాయి అధ్యక్షతన ఆమె కార్యాలయంలో నిర్వహించారు. అల్ట్రా సోనోగ్రఫీ కేంద్రాలు, జన్యు సలహా కేంద్రాలు, జన్యు ప్రయోగశాలల స్థాపన కోసం దరఖాస్తు చేసుకున్న సంస్థల ఆమోదానికి జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. పీసీ అండ్ పీఎన్‌డీటీ చట్టం ప్రకారం ఇమేజింగ్ కేంద్రాలు, ఇప్పటికే ఉన్న కేంద్రాల పునరుద్ధరణ కోసం, పీసీ అండ్ పీఎన్‌డీటీ చట్టం ప్రకారం చేపట్టే ఖచ్చితమైన కార్యాచరణ ప్రణాళిక, గర్భధారణ, పూర్వగర్భస్థ పిండ ప్రక్రియ చట్టం- 1994 అమలుపై అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలలో అవగాహన కల్గించాలని ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యారోగ్య శాఖాధికారిణి డాక్టర్ గీతాబాయి మాట్లాడుతూ, ఏదైనా అసాధారణ పరిస్థితుల్లో మాత్రమే లింగ నిర్ధారణ పరీక్షలు చేయాలని భావిస్తే, అది కూడా గైనకాలజిస్టు ఆధ్వర్యంలోనే నిర్వహించాలని, స్కానింగ్ కు ఎంతో మొత్తంలో డబ్బు వసూలు చేస్తున్నారో ఆ వివరాలు బోర్డుపై బహిరంగంగా ప్రదర్శించాలన్నారు. అలా కాకుండా చట్టవ్యతిరేకంగా చేపడితే బాధ్యులైన వాళ్ల చట్టపరంగా శిక్షలకు గురవుతారన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు గైనకాలజిస్ట్ డాక్టర్ అనురాధ, పిడియాట్రిషియన్ ఎం. హారికా, రేడియాలజిస్ట్ ఐ. వినీల్, మానిటరింగ్ కన్సల్టెంట్ పరసా మస్తానమ్మ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి.వి.వి. వరదరాజులు, ఎంజీవోలు కరెడ్ల సుశీల, ధర్మతేజ, పి.వెంకటేశ్వరరావు, డిఐఓ సెక్షన్ నోడల్ ఆఫీసర్ ఏ. సీతాకుమారి, హెచ్ఇఈఓ బి. సాంబిరెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ రాజేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో శాంతిభద్రతలకు ప్రాధాన్యత







## నందిగామ రూరల్ సీఐ చంద్రశేఖర రావు

**కంచికచర్ల జనవరి 29 మేజర్ న్యూస్ :** శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, విధి నిర్వహణలో తనకు శాంతి భద్రతలు ప్రధానమని నందిగామ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి చంద్రశేఖర రావు అన్నారు. సోమవారం సర్కిల్ కార్యాలయంలో కంచికచర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గంగిరెడ్డి రంగారావు సభ్యుల తో సిఐని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర రావు స్థానిక సమస్యల పై క్షుణ్ణంగా ఆరా తీశారు. రానున్న ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారికి కఠిన చర్యలు తప్పవు హెచ్చరించారు. సంఘ వ్యతిరేక చర్యలకు పాల్పడేవారు పద్ధతులు మార్చుకోవాలని సూచించారు. స్థానికంగా ట్రాఫిక్ సమస్య లేకుండా త్వరలో చర్యలు చేపడతామని తెలిపారు. ప్రతి ఒక్కరూ శాంతియుతంగా ఎవరి పని వారు చేసుకుంటే సమస్యలు తలెత్తవని ఆశించారు. అందరూ పోలీస్ కి సహకరించాలని కోరారు. ముందుగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు సిఐ కి పుష్పగిచ్ఛాలిచ్చే శాలువాతో సత్కరించారు.

# 10 లక్షల ఎంపీ నిధులతో రహదారి అభివృద్ధి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** బుద్ధప్రసాద్ ప్రోత్సాహంతో తెలుగుదేశం పార్టీ రాజ్యసభ సభ్యులు కనకమేడల రవీంద్రరావు సమకూర్చిన 10 లక్షల రూపాయల నిధులతో అశ్వరావుపాలెం పంచాయితీలో రహదారి అభివృద్ధికి సోమవారం గ్రామ సర్పంచ్ పంద్రాజు లంకమ్మ ప్రసాద్ భూమి పూజ చేశారు. కటికల వెంకటేశ్వరరావు ఇంటి వద్ద నుండి సనకా రాంబాబు ఇంటి వరకు 175 మీటర్ల రోడ్డును 3 మీటర్ల వెడల్పుతో సిసి రహదారిగా మార్చేందుకు పనులను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఎం.పి.టి.సి సభ్యులు కటికల వసంత్ కుమార్, తెలుగు దేశం పార్టీ గ్రామ కన్వినర్ దాసినేని శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్‌లు రేపల్లె వీర రాఘవయ్య, కొండవీటి మస్తాన్ రావు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెపాటి చంద్రశేఖర రావు భౌతికకాయానికి ప్రముఖులు నివాళి







(ఫైల్ ఫోటో)

**చల్లపల్లి/ఘంటసాల, మేజర్ న్యూస్ :** గొర్రెపాటి ట్రస్ట్ నిర్వాహకులు గొర్రెపాటి చంద్రశేఖర రావు ( 83 ) తుదిశ్వాస విడిచారు. ఈయన చల్లపల్లి విజయ అకాడమీ కరెస్పాండెం ట్, వర్లు ఐటిసి కోశాధి కారి, తాడేపల్లి మలయా ళ స్వామి వృద్ధాశ్రమం సలహాదారులుగా వ్యవ హరిస్తున్నారు. 1960 -70లో నిడుమోలు ని యోజక వర్గం స్వతంత్ర పార్టి అధ్యక్షులుగా పని చేసా రు. గత కొద్ది కాలంగా కాన్సర్ వ్యాధితో విజయ వాడ కామినేని హాస్పిటల్ లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఈయనకు భార్య అన్నపూర్ణాదేవి, కుమారులు ఉదయభాస్కర్ (ఆస్ట్రేలియా), రాంబాబు ( ప్రసాద్ ) ఉన్నారు.

**పలువురు ప్రముఖులు నివాళులు :** గొర్రెపాటి చంద్రశేఖర రావు పార్థివదేహాన్ని మాజీ మంత్రి వడ్డే శోభనాద్రిశ్వరరావు, ఎన్ఆర్ఐ గొర్రెపాటి రంగనాథ్ బాబు, జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, టీడీపీ నాయకులు తుమ్మల చౌదరి బాబు, బండి పరాత్పరరావు అయినపూడి భాను ప్రకాష్, మిక్కిలినేని మధు, ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, సచివాలయ మండల కన్వీనర్ వేమూరి ప్రవీణ్, దేవినేని విజయ్ కుమార్, సిపిఎం నాయకులు వాకా రామచంద్రరావు, చల్లపల్లి విజయ అకాడమీ కరస్పాండెంట్ నాగళ్ల భీమారావు, ఉపాధ్యాయ బృందం, మాజీ సర్పంచ్ అందే జగదీష్, బౌద్ధ బిక్షువు దమ్మ దజ బంతేజి, అయినపూడి విజయ్ కుమార్, ఘంటసాల గ్రామ ప్రముఖులు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. తెలుగురావుపాలెం గ్రామానికి చెందిన గుత్తికొండ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు గుత్తుకొండ కళ్యాణ్ సోదరులు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు. సోమవారం సాయంత్రం ఘంటసాలలో అంత్యక్రియలు నిర్వహించారు.

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** గొర్రెపాటి ట్రస్ట్ నిర్వాహకులు ఘంటసాల గ్రామానికి చెందిన గొర్రెపాటి చంద్రశేఖర రావు (83) సోమవారం మృతి చెందారు. చంద్రశేఖర్ రావు పార్థివ దేహాన్ని ఘంటసాలలోని ఆయన స్వగృహానికి తీసుకుని తీసుకుని వచ్చారు. సమాచారం తెలుసుకున్న మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ చంద్రశేఖర్ భౌతికకాయాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. చంద్రశేఖర్ రావుకు భార్య అన్నపూర్ణాదేవి, కుమారులు ఉదయభాస్కర్ (ఆస్ట్రేలియా), రాంబాబు (ప్రసాద్)లను పరామర్శించి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ గొర్రెపాటి రంగనాథ్ బాబు, టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, బౌద్ధ గురువు బంతెజీ, జడ్పీ మాజీ వైస్ చైర్మెన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, బండి పరాత్పరరావు, అయినపూడి భాను ప్రకాష్ పాల్గొని నివాళులు అర్పించారు.



## ఐఐటీ కాన్పూర్‌తో శాంసంగ్ ఆర్ అండ్ డీ ఇనిస్టిట్యూట్ అవగాహన ఒప్పందం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఉమ్మడి పరిశోధన ప్రాజెక్టులను కలిగి ఉన్న కీలక వృద్ధి రంగాలపై దృష్టి పెట్టడానికి ఐదేళ్ల కాలానికి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాన్పూర్‌తో శాంసంగ్ ఆర్ అండ్ డి ఇనిస్టిట్యూట్ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. విద్యార్థులు, అధ్యాపకులు, శాంసంగ్ ఇంజనీర్లు, విద్యార్థులు పరిశ్రమకు సిద్ధంగా ఉండటానికి సహాయం చేస్తున్నారు. ఈ పరిశోధన ప్రాజెక్ట్‌లు ఆరోగ్యం, విజువల్, ఫ్రేమ్‌వర్క్, బీ2బీ భద్రత, జనరేటివ్ ఎఐ, క్లౌడ్ వంటి అత్యాధునిక సాంకేతిక రంగాల వంటి ప్రాంతాలను విస్తరించి ఉంటాయి. పరిశోధనా కార్యక్రమాలతో పాటు, ఏఐ, క్లౌడ్, అనేక ఇతర అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలతో సహా కీలకమైన టెక్నాలజీ డొమైన్‌లలో శామ్‌సంగ్ ఇంజనీర్‌ల నైపుణ్యాన్ని పెంపొందించడానికి మార్గాలను సృష్టించడం ఈ అవగాహనా ఒప్పందం లక్ష్యం.

## స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి బహిరంగ వేలం

**నందిగామ, జనవరి 29, మేజర్ న్యూస్:** పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ సుఖ శ్యామలాంబ సహితరామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి, శివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని1 పూల దండలు, పువ్వులు అలంకరణ, 2 విద్యుత్ దీపాల అలంకరణ,3 షామియానా కుర్చీలు వగైరాలు, 4 పూజా సామాగ్రి ప్రొవిజన్స్, 5 దేవాలయానికి పెయింటింగ్ వర్క్‌కు, 6 మైకు సౌండ్ సిస్టం కు ఆలయ ప్రాంగణంలో ఫిబ్రవరి ఒకటో తేదీన సీల్ టెండర్ కం బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ ఇన్చార్జిఈవో గంగాధర్ తెలిపారు.ఫిబ్రవరి 19వ తేదీ నుండి 28వ తేదీ వరకుస్వామివారి కల్యాణానికి, మార్చి 8తేదీ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో ఫిబ్రవరి ఒకటో తేదీ గురువారం మధ్యాహ్నం 12 గంటలకు దేవాదాయ శాఖ నిబంధనలకు అనుగుణంగా జరిగే సీల్ టెండర్ కం బహిరంగ వేలంలో ఆసక్తి గలవారు పాల్గొనాలని ఈవో తెలిపారు. ఆరు అంశాల్లో జరిగే ఈ బహిరంగ వేలంలో పాల్గొనేవారు ప్రాథమిక ధరావత్ పది వేల రూపాయలు చెల్లించాలని మిగిలిన వివరణ కొరకు ఆలయ కార్యాలయంలో సంప్రదించాలని ఈవో తెలిపారు.

## రూ.4.40 కోట్లతో రహదారి అభివృద్ధికి శంకుస్థాపన



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** విజయవాడ రూరల్ మండలం రాయనపాడులో సోమవారం బీటీ రహదారి అభివృద్ధికి మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ రూ. 4.40 కోట్ల సి.ఆర్.ఆర్. ఫైనాన్స్ నిధులతో 8.62 కి.మీ పొడవునా రాయనపాడు ఆర్ అండ్ బి రోడ్డు నుండి కొత్తూరు తాడేపల్లి వయా పైడూరుపాడు, షాబాద, జక్కంపూడి వరకు తారురోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. మైలవరం నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు, చేసిన అభివృద్ధితో ఇప్పటికిప్పుడు అంతా మారిపోకున్నా, సాధ్యమైనంత వరకు ఎక్కువగా నిధులు తెచ్చినట్లు పేర్కొన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియఅని,ప్రజల అవసరాలకు తగినట్లుగా మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, రోడ్లు, డ్రెయిన్లు తదితర అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు,వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తలశిలకు మండలి పరామర్శ




**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత భర్త బాల సుబ్రహ్మణ్యంను మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పరామర్శించారు. ఇటివల గుండె పోటుకు గురై విజయవాడ వైద్యశాలలో చికిత్స పొందుతున్న సుబ్రహ్మణ్యాన్ని సోమవారం మండలి బుద్ధప్రసాద్ పరామర్శించి వైద్యులతో సుబ్రహ్మణ్యం ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు మండలి ధైర్యం చెప్పారు. మండలి వెంట నాగాయలంక ఉపసర్పంచ్ తలశిల నాని తదితరులు పాల్గొన్నారు.



## మత్స్యకారులకు ఆర్థిక భరోసా కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** మత్స్య సంపదకు మార్కెట్ సౌకర్యం కల్పించడంతో పాటు వినియోగదారులకు తాజా ఉత్పత్తులను అందించి మత్స్యకారులకు ఆర్థిక భరోసా కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు అన్నారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో సింగ్ నగర్ కు చెందిన యు.కమలేష్‌కు రూ.27లక్షలు విలువైన వాహనాన్ని, ఇబ్రహీంపట్నంకు చెందిన ఎన్.మాధవ వర్మకు రూ.13.50 లక్షల విలువైన ఫిష్ ట్రాన్స్ పోర్ట్ వాహనాలను నగరంలోని కలెక్టరేట్ ఆవరణలో కలెక్టర్ ఢిల్లీరావు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్స్య కారులు, మత్స్య కార సంఘాలు, మత్స్య సంపదను రవాణా, విక్రయాలకు ఫిష్ ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు ఉపయోగపడతాయన్నారు. మత్స్య కారుల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలను అమలు చేస్తున్నాయన్నారు. దీనిలో భాగంగా మత్స్య కారులు బహిరంగ మార్కెట్లో మొబైల్ వాహనాల ద్వారా తాజా మత్స్య ఉత్పత్తులను విక్రయించుకుని ఆర్థిక పరిపుష్టిని సాధించాలని లక్ష్యంతో సబ్సిడీపై ఫిష్ ట్రాన్స్ పోర్ట్ వాహనాలను మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం మత్స్య కారుల సంక్షేమానికి సబ్సిడీ పై అందిస్తున్న వాహనాలను సద్వినియోగం చేసుకొని ఆయా వర్గాలు ఆర్థికంగా బలోపేతం కావాలని కలెక్టర్ ఢిల్లీరావు అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ వి. పెద్దిబాబు, అసిస్టెంట్ డైరెక్టర్ చక్రాణీ, ఫిషరీస్ డెవలప్మెంట్ అధికారి పి. అఖిల ఉన్నారు.

## ఏలూరు సభకు సిద్ధం కండి

**వైసీపీ పెడన ఇంచార్జ్ ఉప్పాల రాము**



**కృత్తివెన్ను జనవరి 29 మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి నెల మూడో తారీఖున పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో జరిగే సిద్ధం సభకు నాయకులు కార్యకర్తలు అశేషంగా తరలిరావాలని పెడన వైసీపీ ఇన్చార్జ్ ఉప్పల రాము కోరారు. సోమవారం మండలంలోని 16 పంచాయతీలలో ఆయన పర్యటించి ఏలూరులో జరిగే సిద్ధం సభకు అందరూ హాజరై సభను విజయవంతం చేయాలని వైసీపీ నాయకులకు సూచించారు. 2024 లో జరిగే ఎన్నికల యుద్ధంలో మనమందరం జగనన్నకు అండగా ఉండి ఈ యుద్ధాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. జగనన్న సంక్షేమ ఫలాలు అందుకున్న ప్రతి కుటుంబం జగనన్న వెంటనే నడుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లం గ్రామంలో ఆడుదాం ఆంధ్ర క్రీడ పోటీల్లో విజేతలైన జట్టుకు రాము బహుమతిని అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ కూనసాని గరుడ ప్రసాద్, జడ్పిటిసి మైల రత్నకుమారి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లాటి గంగాధర్, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పిన్నింటి మహేష్, వైసీపీ మండల కన్వీనర్ వైదాని వెంకటరాజు, సచివాలయాల కన్వీనర్ కొక్కిలిగడ్డ బాపూజీ, ఎస్సీ సెల్ కన్వీనర్ పాలపర్తి జాన్ రత్నం, ఈడ జాన్ కిషోర్, జెల్ల భూపతి, వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారం కోరుతూ సెర్ప్ నిరవధిక సమ్మె




**విజయవాడ, మేజర్ న్యూస్ :** సెర్ప్ సిబ్బంది తమ సమస్యల పరిష్కారం కొరకు గొల్లపూడిలో నిరవధి సమ్మెను చేపట్టారు. ఈ సందర్భంగా సెర్ప్ ఉద్యోగుల సమాఖ్య నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న సెర్ప్ ఉద్యోగులందరము గడిచిన 23 సంవత్సరాలుగా పనిచేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలలో భాగంగా వైఎస్సార్ ఆసరా, వైయస్సార్ చేయూత, నాడు నేడు, సున్నా వడ్డీ, జగనన్న తోడు, జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణం, పేదలకు సుస్థిర జీవనోపాదులు పెంపుదల వంటి సంక్షేమ పథకాలు అమలులో కీలక పాత్ర పోషిస్తున్నామని ప్రభుత్వానికి తెలియజేస్తున్నామన్నారు. అయితే గత 3 సంవత్సరములుగా మా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నప్పటికీ అపరిష్కృతంగా ఉన్న మా ప్రధాన సమస్యలు మరోసారి ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నామన్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ కొరకు నియమింపబడిన మంత్రి సబ్ కమిటీ ద్వారా సెర్ప్ సంస్థను ప్రభుత్వ సంస్థగా గుర్తించి తద్వారా సెర్ప్ లో పని చేస్తున్న ఉద్యోగులకు కేడర్ ఫిక్స్ చేస్తూ, పే స్కేలు అమలు చేసి, సర్వీసు రెగ్యులర్ చేయాలన్నారు. సెర్ప్ ఉద్యోగుల సర్వీస్ క్రమబద్ధీకరణకు ఫైనాన్స్ డిపార్ట్మెంట్ వారి ద్వారా సెర్ప్, పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్మెంట్ పరిధిలో శాంక్షన్ పోస్టులుగా గుర్తిస్తూ ఇచ్చిన ఆదేశాలు సర్కులర్ మెమోపై తగు జీవోను ఇవ్వాలన్నారు. ప్రస్తుతం ఉన్నటువంటి ఈపీఎఫ్ సీలింగ్ విధానం తీసివేసి మూలవేతనంపై 100% ఈపీఎఫ్ను అమలు చేయాలన్నారు. ఎంఎస్సీలకు 12వ సెర్ప్ ఈసీ ఇచ్చిన తీర్మానం ప్రకారం సెర్ప్ హెచ్ఆర్ పాలసీను అమలు చేస్తూ, పే స్కేల్ వర్తింప చేయాలన్నారు. సపోర్టింగ్ స్టాఫ్, ఎల్2 ఎల్3, అన్ని కేడర్‌కి పదోన్నతి ఇంక్రిమెంట్ ఇవ్వాలన్నారు. సెర్ప్ హెచార్ పాలసీ ప్రకారం రూల్ ఆఫ్ రిజర్వేషన్‌లను వర్తింప చేస్తూ అర్హులైన ఉద్యోగులందరికీ ప్రమోషన్లు కల్పించాలన్నారు. సెర్ప్‌లో కారుణ్య నియామకాలు జరిపి మరణించిన కుటుంబాలకు న్యాయం చేయాలన్నారు. సెర్ప్ సిబ్బంది పదవీ విరమణ వయస్సు 60 నుండి 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు అమలు చేస్తున్న గ్రాట్యుటీ 16 లక్షలు, హెచ్ఆర్‌పి జీవోను సెర్ప్ ఉద్యోగులకు అమలు చేయాలన్నారు. సెర్ప్ సిబ్బందికి ప్రధాన సమస్యలైనపై సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం దృష్టికి పలు మార్లు తీసుకొని వెళ్లడం జరిగింది, కానీ మా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో, తప్పనిసరి పరిస్థితులలో సమ్మెలోకి వెళ్లాలని నిర్ణయించుకున్నామన్నారు.

# క్రాంతి పదం డీఆర్డీఏ సిబ్బంది మానవహారంతో నిరసన



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం కలెక్టర్ ఆఫీస్ దగ్గర ధర్నా చౌక్ వద్ద వైయస్సార్ క్రాంతిపథం డిఆర్‌డిఏ సిబ్బంది ఆధ్వర్యంలో ఉద్యోగులు గత ఏడు రోజులుగా తమ డిమాండ్ల కొరకు సమ్మె చేస్తున్నారు. గత 23 సంవత్సరాలుగా పనిచేస్తున్న మాకు ప్రభుత్వం ఏ విధమైన డిమాండ్లను సమకూర్చలేదని కనుక సమ్మె చేస్తున్నామని కావున వారి డిమాండ్లలో ముఖ్యంగా సెర్ప్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలని, తెలంగాణలో మాదిరి పే స్కేల్ అమలు చేయాలన్నారు. కారుణ్య నియామకం చేపట్టి కోవిడ్ సమయంలో సుమారు 120 మంది కుటుంబాలకు దారి చూపాలని, సెర్ప్ పరిధిలోని ఎమ్మెస్సీ లకు హెచ్ఆర్ పాలసీ గౌరవం గుర్తింపు, వారి వేతనం వారి వారి ఎకౌంట్లో వేయాలని మొదలైన డిమాండ్ లతో ఈ నెల 23వ తేదీ నుండి సమ్మె ప్రకటించి సమ్మె చేస్తున్నామన్నారు. అయినా ప్రభుత్వం ఇంతవరకు తమ యొక్క గోడు పట్టించుకోవట్లేదని తక్షణమే ప్రభుత్వము స్పందించి తమకు తగిన న్యాయం చేయాలని వారు కోరుతున్నామన్నారు. అందుకు నిరసనగా కృష్ణాజిల్లా సెర్ప్ ఉద్యోగుల అసోసియేషన్ మచిలీపట్నం ఆధ్వర్యంలో మానవహారం ఏర్పాటు చేసి ప్రభుత్వానికి తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ సిహెచ్ తిరుపతయ్య, జనరల్ సెక్రెటరీ సిహెచ్ వి వి బాపనయ్య, సెక్రటరీ ఎస్ కిషోర్ బాబు,ట్రెజరర్ ఎన్ దాసు, కో కన్వీనర్ ఎం నాగమల్లేశ్వరి, జిల్లా కమిటీ సభ్యులు వై రాజ గోవిందు, డి శ్రీను,ఎస్ భూపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# మరో మూడు నెలల్లో టీడీపీ ప్రభుత్వం

**టీడీపీ ఇన్చార్జ్ యార్లగడ్డ వెంకట్రావు**



**గన్నవరం, జనవరి 29, మేజర్ న్యూస్ :** రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో భారీ మెజార్టీతో తెలుగుదేశం పార్టీ అధికార పీఠం ఎక్కుతుందని గన్నవరం నియోజక వర్గ టీడీపీ ఇన్చార్జ్ యార్లగడ్డ వెంకట్రావు ధీమా వ్యక్తం చేశారు. మరో మూడు నెలల్లో రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని యార్లగడ్డ తెలిపారు. రాష్ట్రంలో గత 5ఏళ్లుగా ఈ ప్రభుత్వం ప్రతిపక్షాలపై తీవ్రమైన దాడులు దాడులు చేస్తూ ప్రతిపక్ష నాయకులపై నిర్బంధం అమలు చేస్తుందని, కనీసం బ్యానర్లు కూడా కట్టనీయకుండా అడ్డుకుంటుందని సోమవారం ఓ ప్రకటనలో ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి కారణంగా రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోవడంతో అభివృద్ధి ఎక్కడ కనిపించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పారిశ్రామికరంగం వెనుకబడి పోవడంతో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక వలస పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విక్రయిస్తున్న నాసి రకం మద్యం సేవించి 30 లక్షల మంది ఆసుపత్రిలో పాలు అవ్వగా దాదాపు 30 వేల మంది మరణించారని చెప్పారు. మద్యం నిషేధిస్తామని అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం నాసిరక మద్యం విక్రయిరిస్తూ ప్రజల ప్రాణాలను హరిస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో సాగునీటిపారుదల ప్రాజెక్టులు నిర్వీర్యం అయిపోయాయని, రైతులకు సాగునీటీ ఇబ్బందులు తప్పడం లేదని అన్నారు. టీడీపీ అధికారంలో ఉంటే సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తయ్యేవని చెప్పారు. రాష్ట్రంలో విద్యుత్ చార్జీలతో పాటు, ఆర్టీసీ బస్సు చార్జీలు, నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటడంతో పేద మధ్యతరగతి వర్గాల ప్రజలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. టీడీపీ ప్రభుత్వంలో ఫ్రీగా దొరికే ఇసుకను ప్రస్తుత ప్రభుత్వం అత్యధిక ధరకు అమ్ముతూ ప్రజలను దోచుకుంటుందని ఆరోపణల వర్షం కురిపించారు. ప్రభుత్వ అసమర్థత వల్ల ప్రజల జీవనప్రమాణాలు దారుణంగా పడిపోయాయని ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ప్రభుత్వ తీరు పట్ల రాష్ట్రంలోని ప్రజలు విసుగెత్తిపోయారని రానున్న ఎన్నికల్లో టీడీపీని భారీ మెజార్టీతో అధికారంలోకి తీసుకొస్తారని జ్యోస్యం చెప్పారు.



## మాదవేంద్రరావుకు ఘన సన్మానం

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా అవార్డు అందుకున్న చల్లపల్లి పంచాయతీ కార్యదర్శి పి.మాధవేంద్రరావును సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, పంచాయితీ సిబ్బంది, వై సి పి నాయకులు, చల్లపల్లి-1 సచివాలయ సిబ్బంది సోమవారం విడివిడిగా ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. శాలువాలతో, పూలమాలలతో సత్కరించి మునుముందు మరెన్నో అవార్డులు, ప్రజల మన్ననలను అందుకోవాలని ఆకాంక్షించారు. సన్మాన కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వేమూరి లావణ్య, ఎం.శరణ్య, పి.దేవబాబు, సిహెచ్ గోపి, ఎస్.ప్రశాంత్, కే.దైవిక, వాలంటీర్లు ఉన్నారు. అవనిగడ్డ, మొవ్వ కోర్టుల అసిస్టెంట్ గవర్నమెంట్ ప్రాసిక్యూటర్ ఎన్. ఈశ్వరరావు మాధవేంద్రరావును సన్మానించి అభినందనలు తెలిపారు.

# ఫిబ్రవరి 3న పెదవడ్లపూడి సాయి బాబా మందిరం 18వ వార్షికోత్సవం



మంగళగిరి మేజర్ న్యూస్ : పెదవడ్లపూడి భగవాన్ శ్రీ సత్య షిరిడి సాయిబాబా మందిరంలో ఫిబ్రవరి మూడో తేదీన మందిరం 18వ వార్షికోత్సవ మహోత్సవం జరుగుతుందని మందిరం కమిటీ చైర్మన్ పాతూరి నాగభూషణం అన్నారు. మందిరం కళ్యాణ మండపంలో సోమవారం మహోత్సవానికి సంబంధించిన గోడపత్రాలను పాతూరి నాగభూష ణం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వార్షికోత్సవం సందర్భంగా మందిరంలో బాబా వారికి ప్రత్యేక పూజలు జరుగుతాయన్నారు. తెల్లవారుజామున కాగడా హారతితో పూజలు ప్రారంభమై బాబా వారికి పాలాభిషేకం, అన్నాభిషేకం వంటి విశేష పూజలు జరుగుతాయన్నారు. సుమారు లక్ష మంది భక్తులు హాజరయ్యే మహోత్సవానికి ఉదయం 8 గంటల నుండి అన్నదాన కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఉత్సవాలు నేపథ్యంలో సినీ సంగీత గాయని, గాయకులచే సంగీత విభావరి, జబర్దస్త్ కామెడీ షో కళాకారులచే హాస్యవల్లరి, డూప్ స్టార్స్, మిమిక్రీ, మ్యూజిక్ షో సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరితో పాటు వివిధ పుణ్యక్షేత్రాలకు సంబంధించిన పీఠాధిపతులు, ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు. భక్తులకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై బాబా వారిని దర్శించుకొని అన్నప్రసాదాన్ని స్వీకరించి బాబా కృపకు పాత్రులు కావాలని పాతూరి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు కిలారు దీపక్, అన్నపురెడ్డి రామిరెడ్డి, పాతూరి శ్రీనివాసరావు, పంచమర్తి ప్రసాద్, జొన్నలగడ్డ రాఘవయ్య, జగ్గారపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నష్టపరిహారం చెల్లించి ,రైతును ఆదుకోవాలి.. మాజీ మంత్రి వర్యులు నక్కా ఆనందబాబు



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ పసుపు రైతుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం దుగ్గి రాల పసుపు మార్కెట్ యార్డులో సమావేశం నిర్వ హించారు. ఈనెల 19న శుభం మహేశ్వరి. కో ల్డ్ స్టోరేజ్‌లో జరిగిన అగ్నిప్రమాదబాధిత పసుపు రైతుల సదస్సును ఏర్పాటు చేశారు .ఈ. సదస్సు కు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు నక్కా ఆనందబాబు, సిపిఐ రాష్ట్ర సహాయక కార్య దర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు ,ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వి వి .వి .ప్రసాద్, మాజీ శాసనసభ్యులు ముమ్మ నేని వెంకటసు బ్బయ్య హాజరయ్యారు. ముందుగా కోల్డ్ స్టోరేజ్ లో నిల్వచేసిన పసుపు రైతులతో మాట్లాడి యార్డ్ కార్యదర్శి ఎన్ శ్రీనివాసరావును వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా. మాజీ మం త్రివర్యులు ఆనందబాబు మాట్లాడుతూ దుగ్గిరాలలో కోల్డ్ స్టోరేజ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో లక్ష 15 వేల పసుపు బస్తాలు అగ్నికి దగ్ధమైనాయన్నారు ప్రమాదంలో దాదాపు 120 కోట్ల ఆస్తి నష్టం జరిగి ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేయడం జరిగిందన్నారు. యాజమాన్యం కేవలం 45 కోట్ల రూపాయలకే ఇన్సూరెన్స్ చేశారని అధికారులు చెప్పడం జరిగిందన్నారు. గత పది సంవత్సరా లుగా పసుపును రైతులు కోల్డ్ స్టోరేజ్లో నిల్వ చేసు కుంటున్నారని, నేడు 10,000 పైబడి పలుకుతు న్న సమయంలో ప్రమాదం జరగడం దురదృ ష్టకరమన్నారు. ఈ ఘటనలో మంత్రివర్యులు గాని ప్రభుత్వ అధికారులు గానీ ఇప్పటివరకు స్పం దించే పరిస్థితి లేదన్నారు .రైతులకు జరిగే కష్టాలు వెతల గురించి ప్రభుత్వానికి అవగాహన లేకపో వడమే కారణమన్నారు .కోల్డ్ స్టోరేజ్ లో 1200 మంది రైతులు తమ పసుపును నిలవ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం స్పందించి న్యాయం జరిగే విధంగా చూడాలని ,రైతులు తీసుకునే కార్యా చరణకు తమ పార్టీ అండగా ఉంటుందని ఆనం దబాబు అన్నారు. సమావేశంలో ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పసుపుకు ప్రసిద్ధి చెందినదని అటువంటి పసుపు రైతుకు కష్టం వస్తే పార్టీలకు అతీతంగా ప్రభుత్వం ఆదు కోకపో వడం చాలా బాధాకరమన్నారు .ప్రభుత్వం స్పందించి వారం రోజు ల్లో చర్యలు తీసుకోకపోతే పసుపు రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యా లయానికి వెళ్లడం జరుగుతుం దన్నారు. రైతు నాయకులు ప్రసాద్ మాట్లాడుతూ కోల్డ్ స్టోరేజ్ లో జరిగిన ప్రమాదంపై రైతులు తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేస్తున్నార న్నారు. ఈ విషయంపై ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి రైతులతో విస్తృత సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .ఈ సదస్సులో పసుపు రైతులు సంఘం రాష్ట్ర అధ్యక్షులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు కౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పటాపంచుల జమలయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొల్ల రంగారెడ్డి కార్యదర్శి పచ్చల శివాజీ గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బా రావు, సిపిఐ నాయకులు జాలాది జాన్ బాబు ,యార్లగడ్డ శివయ్య రైతులు పాల్గొన్నారు.

# వార్డు స్థాయిలోనే సమస్యలు పరిష్కారం



గుంటూరు, మేజర్ న్యూస్ : త్రాగునీటి సరఫరా, పారిశుధ్యం వంటి సమస్యలను వార్డ్ సచివాలయం స్థాయిలోనే పరిష్కారం జరిగేలా విభాగాధిపతులు, నోడల్ అధికారులు చొరవ చూపాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో స్పందన నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత గత వారం స్పందనలో అందిన ఆర్జీల పరిష్కారంపై సమీక్షించి, స్పందన అర్జీలను విభాగాదిపతే నేరుగా పరిశీలించి పరిష్కరించాలని, సిబ్బంది నిర్లక్ష్యం ఉంటే చర్యలకు సిఫార్స్ చేయాలని ఆదేశించారు. అనంతరం కమిషనర్ స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు తీసుకొని అధికారులతో మాట్లాడుతూ నగరంలోని 206 వార్డ్ సచివాలయాల వారిగా ప్రజలు తమకు స్థానికంగా ఎదురయ్యే సమస్యల పరిష్కారం జరిగేలా కార్యదర్శులు విధులు నిర్వహించాలన్నారు. ఆయా విభాగాధిపతులు కూడా త్రాగునీటి సరఫరా, పారిశుద్యం వంటి స్థానిక సమస్యల పరిష్కారం కోసం జిఎంసికి రావాల్సిన అవసరం లేదన్నారు. సచివా లయం కార్యదర్శులు కూడా వాలంటీర్లతో కలిసి సచివాలయం పరిధిలోని ప్రజలకు సమస్యలపై అవగాహన కల్గిస్తూ ప్రతి రోజు మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు జరిగే స్పందనలో కార్యదర్శులు అందరూ వార్డ్ సచివాలయాల్లో అందుబాటులో ఉండాలన్నారు. ఫిర్యాదులకు ఇచ్చే ఎండార్స్మెంట్ ను ఆయా విభాగాధిపతులు పరిశీలించాలని, విభాగాల వారిగా జగనన్నకు చెబుదాం అర్జీల పరిష్కారంకై ప్రత్యేక సిబ్బందిని కేటాయించుకోవాలని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారం తెలి యచేయాలన్నారు. సమస్య పరిష్కారంకు ముందు, తర్వాత ఫోటోలు జత చేయాలన్నారు. సచివాలయ కార్యదర్శులు విభాగాల వారిగా తమ సచివాలయం పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉండాలన్నారు. స్పందన ఆర్జీల అప్ డేట్స్ ని ప్రత్యేకంగా విభాగాధిపతులతో ఏర్పాటు చేసిన గ్రూప్ లో పోస్ట్ చేసి, పరిష్కారాల పై సమీక్షా చేయాలని అదనపు కమిషనర్ ని ఆదేశించారు. సోమవారం నిర్వహించిన స్పందన లో 39 ఫిర్యాదులు అందాయని వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 15, ఇంజినీరింగ్ విభాగం 14, రెవెన్యూ విభాగం 2, ప్రజారోగ్య విభాగం 3, ఉపా సెల్ విభాగం 3, అకౌంట్స్ విభాగం 2 ఫిర్యాదు అందాయని, ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.లక్ష్మీ శివజ్యోతి, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, ఎస్ఈ (ఎఫ్ఎసి) సుందర్రామిరెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, సిఎంఓహెచ్ డాక్టర్ డి.ఆషా, ఎంహెచ్ఓ(ఎఫ్ఎసి) మధుసూదన్, మేనేజర్ శివన్నారాయణ, ఉపా సెల్ సూపరింటెంట్ వెంకటేశ్వర్లు, డి.సి.పి.లు, ఏసిపిలు, ఈఈలు, ఆర్ఓ లు, సూపరిండెంట్లు పాల్గొన్నారు.

# డ్రైవర్లు ప్రతినిమిషం అప్రమిత్తంగా ఉండాలి



పెదకాకాని మేజర్ న్యూస్ : వాహనాలు నడుపే సమయంలో డ్రైవర్లు ప్రతినిమిషం అప్రమత్తంగా ఉండాలని మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ టి.రాఘవరావు అన్నారు. వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ కళాశాల నందు గుంటూరు జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రత వారోత్సవాలలో భాగంగా జిల్లాలోని పలు కళాశాలల బస్సు డ్రైవర్లకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా మోటర్ నెహికల్ ఇన్స్పెక్టర్స్ కె.మల్లేశ్వరి, జి. సౌజన్య, టి. రాఘవరావు హాజరయ్యారు. ఈ సంధర్బంగా రాఘవరావు మాట్లడుతూ రోడ్లపై వాహనాలు నడిపే సమయంలో అప్రమత్తంగా ఉండాలని డ్రైవర్లకు సూచించారు. రోడ్లకు ఎడమ వైపు మాత్రమే వాహనాలు నిలపాలని తెలిపారు. యాజమాన్యలు డ్రైవర్లకు ప్రతి మూడునెలలకు ఒకసారి వైద్యపరిక్షలు నిర్వహించాలని తెలిపారు. రోడ్డుపైకి వచ్చే వాహనాలకు తప్పనిసరిగా ధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. ప్రినిపాల్ వై. మల్లికార్జునరెడ్డి మాట్లడుతూ రోడ్డు భద్రత మనందరి భాద్యత అని రోడ్డు భద్రత వారోత్సవాలు మనందరి మంచికోరి రవాణా శాఖ నిర్వహిస్తుందని అన్నారు. రవాణా శాఖ అందించే సూచనలు డ్రైవర్లు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. అనంతరం డ్రైవర్లచే రోడ్డు నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వివిఐటి ట్రాన్సో పోర్ట్ కన్వీనర్ పి.వి. సురేంద్ర మోహన్ కుమార్, ఎమ్. లక్ష్మి వినీత, విద్యార్ధులు, వివిఐటి రవాణా సిబ్బంది పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ ను సందర్శించిన మాజీ మంత్రివర్యులు నక్కా ఆనందబాబు



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల రైలు పేట లోతెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ను మాజీ మంత్రివర్యులు నక్కా ఆనందబాబు సందర్శించారు .ఈ సందర్భంగా స్థానిక నాయకులను యువకులను కలిసి అభినందించారు. ముందుగా వచ్చిన నక్క ఆనందబాబు కు మండల నాయకులు స్వాగతం పలికి బొకేలను అందజేశారు. తదనంతరం బోసు బొమ్మసెంటర్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు గుంటూరు యార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు, జంపాల సుబ్బారావు, గద్దె వాసు, ఎన్. రవి, కరిముల్లా కొంగర సుధీర్ ,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రా! కదలిరా! భారీ బహిరంగ సభకు తరలి వెళ్తన్న మండల తెలుగుదేశం పార్టీ నాయకులు



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన పొన్నూరు నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న రా ! కదలిరా ! భారీ బహిరంగ సభను జయప్రదం చేసేందుకు దుగ్గిరాల మండలం నుండి అధిక సంఖ్యలో తరలి వెళ్లారు .దుగ్గిరాల మండలంలోని 18 గ్రామాల నుండి పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

## స్పందన ఫిర్యాదులను విచారించాలి : ఎస్పీ



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం ఫిర్యాదుల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ ఆరిఫ్ ఆఫీజ్ మాట్లాడుతూ... స్పందన కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను చట్టపరిధిలో విచారించి తక్షణమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. జూమ్ యాప్ ద్వారా అధికారులకు సలహాలు, సూచనలు అందించారు. స్పందన కార్యక్రమంలో కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, ఆర్థిక నేరాలు తదితర అంశాలకు సంబంధించి ఫిర్యాదులు నమోదయినాయి. కార్యక్రమంలో ఎస్పీ తో పాటు ఏఎస్పి శ్రీనివాసరావు, ట్రాఫిక్ డిఎస్పి బాలసుందరరావు పాల్గొన్నారు.

## రూ.15 లక్షలు విలువైన గంజాయి స్వాధీనం



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్ : రహస్యంగా గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న 3 వ్యక్తులను సెబ్ పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టు వివరాలు గుంటూరు– 2 సబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సెబ్ జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు వెల్లడించారు. గుంటూరు శివారు జాతీయ రహదారి పొత్తూరు సమీపంలో కొందరు వ్యక్తులు కారుతో పాటు దానిలో గంజాయి పెట్టుకుని విక్రయానికి ప్రయత్నిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందినది. జిల్లా ఎస్పీ ఆరిఫ్ ఆఫీజ్ ఆదేశాల మేరకు సబ్ పోలీసులు ఆదివారం మధ్యాహ్నం దాడి చేసి పట్టుకున్నారు. వారి నుంచి సుమారు రూ.15 లక్షల విలువైన గంజాయి బ్యాగ్స్ ను స్వాధీనం చేసుకు న్నారు. గంజాయి దాచిన కారును కూడా సీజ్ చేశారు. ముగ్గురు వ్యక్తులు బెంగళూరుకు చెందిన పలక్ష రెడ్డి, వెంకటేష్, సుమంత్ కుమార్ లుగా గుర్తించినట్లు ఎస్.పి. వో వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సెబ్ అధికారులను అభినందించారు.

## జర్నలిస్ట్ లంకేష్ హత్య అత్యంత బాధాకరం



తెనాలి, మేజర్ న్యూస్: జర్నలిస్ట్ ఉద్యమకారిణి లంకేష్ పత్రిక సంపాదకురాలు గౌరీ లంకేష్ హత్య అత్యంత బాధాకరమని ఐజేయూ సభ్యులు మార్కండేయులు అన్నారు.సోమవారం ఆమె జయంతిని పురస్కరించుకుని స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏపియుడబ్ల్యూజే,ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో లంకేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మార్కండేయులు మాట్లాడుతూ గౌరి లంకేష్ పాత్రికేయ వృత్తిలో విలువలకు ప్రాధాన్యతనిచ్చిన మహిళని,లంకేష్ పత్రిక ద్వారా సమాజంలోని అనేక అసమానతలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు,పాలకుల అసమర్థత విధానాలను ఎండగట్టిందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వార్త సంపాదకులు కె.రమేష్,స్వామి బాబీ,జెమిని శ్రీను,జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు కె.సునీల్ పాల్గొన్నారు.

# మహోత్సవ జయమే... బైబిలుమిషను జయము



పెదకాకాని మేజర్ న్యూస్ : పెదకాకాని: దేవుడు, ఫాదర్. యం. దేవదాసు అయ్యగారికి బైబిలుపరిచిన బైబిలుమిషను 86వ మహోత్సవములు మహా ఘనముగా ముగిసాయి. ఈ నెల 26వ తేదీనుండి 29వ తేదీ వరకు నాలుగు రోజులపాటు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట వేయబడిన మహోత్సవముల పందిరిలో దేవునికి మహి మకరముగా మహోత్సవములు కొనసాగాయి. భక్తులు, అభిమానులు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రార్ధనలలో ఏకీభవించారు. రాష్ట్ర నలుమూలల నుండి క్రైస్తవ భక్తులు తమ సొంత వాహనములలో మహోత్సవముల ప్రాంగణానికి చేరుకుని దేవ దేవుని స్తుతించారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్ ఘడ్, కేరళ, బీహార్, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల నుండి భక్తులు కొన్ని లక్షల సంఖ్యలో హాజరు అయ్యారు. సోమవారం మహోత్సవముల ప్రాంగణంలో ఆనందోత్సాహాలలో భక్తులు తేలియాడారు. ముగింపు సభలో బైబిలుమిషను అధ్యక్షులు, మహోత్సవముల కన్వీనర్ రెవ. జె. శామ్యేల్ కిరణ్ నాక్యోపదేశము చేశారు. దేవుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని నమ్మకమైన, విశ్వాసపూరితమైన ప్రార్ధనలు జరిపించాలని సూచించారు. మహోత్సవ జయమే.... బైబిలుమి షను జయముగా అభివర్ధిస్తూ ప్రతి సంవత్సరం మహోత్సవముల జయ జెండాను ఎగురవేయా లన్నారు. విశ్వాసం మీద ఆధారపడి ఉన్న మిషనే బైబిలుమిషను అన్నారు. దేవుని కృపలో బైబిలుమిషను మహోత్సవములు దినదినాభి వృద్ధి చెందుతుందని చెప్పారు. వచ్చే ఏడాది నుండి మహోత్సవముల నిర్వాహణ విషయం లో ఆర్టిఫిసియల్ ఇంటిలిజెన్సి (ఎ.ఐ) కృతిమ మేధస్సును అమలు పరచాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంతో కాలం నుండి చలువ పందిరిలో మహోత్సవములు నిర్వహించటం అనవాయితీగా వస్తుందన్నారు. భక్తుల ఆరోగ్యా న్ని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి రసాయనాలు మిళితం కాని బియ్యమును ఆహారముగా వినియో గిస్తునట్లు చెప్పారు. కోవిడ్ మహమ్మరి కాలం తరు వాత ఈ ఏడాది మహోత్సవములు లక్షలాదిమంది ప్రజలతో మహా ఘనముగా దేవునికి మహిమకర ముగా జరిగాయని ఆనందాన్ని వ్యక్తపరిచారు. దాదాపు 24 వసంతాలనుండి మహోత్సవముల కన్వీనర్గా అధికృతగా భావిస్తూ బాధ్యయుతంగా సేవలు అందిస్తున్నానని చెప్పారు. దైవజనుడు ఫాదర్. యం. దేవదాసు అయ్యగారి దృష్టి బైబిలు మిషను తట్టు ఉందని వివరించారు. తరతరాలుగా అమితమైన విశ్వాసంతో హాజరవుతున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. మహోత్సవ ములకు హాజరైనవారు నేరుగా తమ గృహాలకు దీవెనలు తీసుకువెళ్ళాలని సూచించారు. దైవంగా భావించి పరిపూర్ణ వ్యక్తులుగా తమ పిల్లలను పెంచాలని సూచించారు. పిన్లాండ్ దేశంలో ని పిల్లలు సామాజిక స్పృహతో ప్రవర్తించే విధంగా విద్యావిధానం ఉందని ఉదహరిస్తూ అక్షర అభ్యా సము కంటే సోషల్ మీడియాలో వచ్చే వార్తలలో సత్య ఆసత్యలాపై విచక్షణ గ్రహించేవిధంగా అక్కడి ఉపాధ్యయుల శిక్షణ ఉంటుందని వివరించారు. మన కుటుంబాలలోని పిల్లలను సామాజ అవగా హన కలిగి ఉండేలా తర్ఫీదును ఇవ్వాలని సూచిం చారు. మహోత్సవములలో చేస్తున్న పనిలో నిబ ద్ధత కనబరిస్తే దేవుని దీవెనలు పొందవచ్చునని చెప్పారు. ఫ్రిజవరి 4న మహోత్సవముల విజ యోత్సవ సభ 66వ బైబిలుమిషను మహోత్సవ ములు దేవ దేవునికి మహిమకరముగా, ప్రజలం దరికి ఆశీర్వాదకరముగా జరిగాయని బైబిలుమి షను అధ్యక్షులు మహోత్సవముల కన్వీనర్ రెవ. కె శామ్యేల్ కిరణ్ ఆనందాన్ని వ్యక్త పరిచారు. ఫ్రిబ్రవరి 4వ తేదీ ఆదివారం రోజున తమ తమ సంఘములలో మహోత్సవముల విజయోత్సవ ఆరాధనలు జరిపించాలని సూచించారు. మహో త్సవములకు సహకరించిన అన్ని కమిటీలు, ప్రభుత్వ శాఖలకు హృదయపూర్వక ధన్యవాద ములు తెలిపారు. అనంతరం మహోత్సవముల నివేదికను అందించారు. తొలుత రెవ. యం. స్టీఫెన్ రాజు, రెవ, బి. ఏలియా, రెవ. జి. నెహె మ్యా దేవదాసు, రెవ, జె. ఆగమనరావు, రేవ, యం, రవి లు దైవ సందేశాలు అందించగా కృష్ణా జిల్లా సంగీత బృందం క్రైస్తవ గీతాలను ఆలపిం చారు. (ప్రెసిడెంట్ రెవ, జె. శామ్యేల్ కిరణ్, వైస్ ప్రెసిడెంట్ రెవ, పి. జాన్ దేవదాసు, సెక్రటరీ రెవ. కె. ప్రశాంత్ కుమార్, జాయింట్ సెక్రటరీలు రెవ. డి. సుధాకర్, రెవ, జె. ఆగమనరావు, రెవ. యం. రవిల ఆశీర్వాద ప్రార్ధనలతో 86వ బైబిలుమిషను మహోత్సవములు విజయవంతంగా ముగిసాయి.

# జిఎంసి స్టాల్ కు దక్కిన ప్రథమ స్థానం

గుంటూరు, మేజర్ న్యూస్ : రిపబ్లిక్ డే వేడుకల్లో జిఎంసి స్టాల్ కి మొదటి స్థానం ఈ ఏడాది గుంటూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గుంటూరు నగరపాలక సంస్థ ఏర్పాటు చేసిన సమర్ధవంతంగా వ్యర్ధాల నిర్వహణ%––% స్టాల్ కి మొదటి స్థానం దక్కిందని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి శంకరన్ హాల్లో గణతంత్ర వేడుకల్లో జిఎంసి స్టాల్ తొలి స్థానం సాధించిందని ప్రకటించి మెమొంటోని అందించారు. డిప్యూటీ కమిషనర్ వెంకట కృష్ణయ్య, ఎంహెచ్ఓ (ఎఫ్ఏసి) మధుసూదన్ లు కమిషనర్ ని చాంబర్ లో కలిసి మెమొంటోని అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లా



డుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా స్థాయిలో జిఎంసి స్టాల్ కి మొదటి స్థానం దక్కడం ఆనందంగా ఉందన్నారు. స్టాల్ ల్లో గుంటూరు నగరంలో ఇంటింటి చెత్త సేకరణ, వ్యర్ధాల ద్వారా క్లస్టర్, విండ్రో, వర్మి కంపోస్ట్ ద్వారా ఎరువు తయారీ, పొడి చెత్తను రీ సైక్లింగ్, మిగిలిన చెత్తను జిందాల్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ కి తరలించడం వంటి అంశాలను ప్రదర్శించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో వ్యర్ధాల నిర్వహణ సాంకేతిక విధానం ద్వారా సమర్ధవంతంగా చేస్తున్నతీరును ఎల్ఈడి ద్వారా చేసిన ప్రదర్శనకు జిల్లా స్థాయిలో మొదటి స్థానం లభించిందన్నారు. ఇప్పటికే స్వచ్ఛ సర్వేక్షణ్ లో జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంక్ జిఎంసికి వచ్చిందని, జిల్లా స్థాయిలో అందిన తొలి స్థానం స్ఫూర్తితో రానున్న కాలంలో గుంటూరు నగరాన్ని మరింత స్వచ్ఛ నగరంగా మార్చుకోవడానికి కృషి చేస్తామని తెలిపారు.

# స్పందన అర్జీలను తక్షణమే పరిష్కరించాలి

గుంటూరు, మేజర్ న్యూస్ : స్పందన కార్యక్ర మంలో ప్రజల నుండి వివిధ సమస్య నుండి అం దిన అర్జీలను పరిశీలించి సత్వరమే హేతుబద్దంగా పరిష్కరించాలని జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. సోమవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి , ఇన్ చార్జ్ ఆర్డీఓ లక్ష్మీ కుమారి , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కే.స్వాతి , ఆర్డీఓ పి. శ్రీఖర్ , పీడీ డ్వామా వెంకట శివరామి రెడ్డి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 197 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల నుండి అందిన స్పందన అర్జీలను నిర్ణీత గడువు లోగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పరిష్కరించి న ఫిర్యాదులు తిరిగి రీ ఓపెన్ కాకుండా అధికా



రులు చర్యలు తీసుకోవాలన్నారు. రీఓపెన్ అయిన పిటీషన్లను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే సంబం ధిత అధికారులు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రత్తిపాడు , తాడికొండ, యంటీయంసీ పరిధిలోని మండలాల్లో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను నేటి సాయంత్రం లోపు పూర్తి చేయాలని , మంగళ వారం మండల స్థాయి ముగింపు కార్యక్రమాన్ని యంపీడీఓ లు, ప్రత్యేక అధికారులు , మున్సిపల్ కమిషనర్లు నియోజకవర్గ ప్రజాప్రతినిధులను ఆహ్వానించి నిర్వహించాలన్నారు. మండల స్థాయి లలో గెలుపొందిన టీముల నుండి నియోజకవర్గ స్థాయిలో పది టీముల చొప్పున ఏడు నియోజక వర్గాలకు మొత్తం 70 టీములను ఎంపిక చేసి ఈ నెల 31 వ తేదీ నుండి ఫిబ్రవరి 5 వరకు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడలలో గెలుపొందిన జట్లకు నియోజకవర్గ స్థాయి నుంచి నగదు బహుమతులు అందించటం జరు గుతుందన్నారు. ఎన్నికల కమిషన్ వారి ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాలల్లో అన్ని మౌలిక వసతులు పూర్తి చేయాలని, ఇందుకు సంబంధించి నివేదికను రేపటి లోపు అందజేయాలన్నారు. కార్యక్రమంలో పీడీ డీఆర్డీఏ హరిహరనాథ్ , హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వేణుగోపాల్ , సాంఘిక సంక్షేమ శాఖ డీడీ మధుసూధనరావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. వెంకటేశ్వర్లు, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ ఎస్.ఈ బ్రహ్మయ్య , డిఈఓ శైలజ, డిఎస్ఓ కోమలి పద్మ , డియం అండ్ హెచ్ఓ డా. విజయలక్ష్మీ , తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రా ! కదలి రా ! కార్యక్రమానికి గుంటూరు నుండి భారీగా తరలిన టీడీపీ శ్రేణులు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : పొన్నూరు నియోజకవర్గం వడ్లమూడి గ్రామంలో సోమవారం జరిగిన చంద్రబాబు రా ! కదలి రా ! కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. 100 బస్సులు, 80 కార్లు,300 బైకులతో భారీగా తరలివెళ్లారు. తొలుత కోవెలమూడి రవీంద్ర వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం సభాస్థలికి చేరుకొని అధినేత చంద్రబాబు నాయుడు ను ప్రత్యేకముగా రూపొందించిన జీడిపప్పు దండను, తిరుమల తిరుపతి దేవస్థాన శేషవస్త్రాన్ని కోవెలమూడి రవీంద్ర సత్కరించారు. అనంతరం సభాస్థలిలో కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ... ? సభకు నమస్కారం వేదిక మీద ఉన్న పెద్దలు ఈ కార్యక్రమానికి విచ్చేయుచున్న తెలుగుదేశం కార్యకర్తలు కుటుంబ సభ్యులందరికీ మరోసారి నా నమస్కారాలు! ఈ రోజున ఈ కార్యక్రమం రా కదలిరా అని మన గుంటూరు జిల్లాలోని పొన్నూరు నియోజకవర్గంలో ప్రియతమ నాయకులు మాజీ ముఖ్యమంత్రి, అలాగే కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు పిలుపునిచ్చారు. ఈ రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలలో జరిగిన సైకో జగన్ రెడ్డి పాలనలో ఈ రాష్ట్రం ఒక పరిస్థితి, ఈ రాష్ట్రం ఒక దుస్థితి, ఏవిధంగా ఉందో మనమందరం కూడా చూస్తూ ఉన్నాం అలాంటి పరిస్థితుల్లో ఈ రోజున యువత అంతా నీరుగారిపోతున్న, సందర్భంలో చదువు కోవాలని ఉంటే చదువుకునే అవకాశం లేకుండా, చదివితే ఉద్యోగ అవకాశాలు లేకుండా, వ్యాపారం చేసుకునే వాళ్ళకి వ్యాపారం లేకుండా అందరూ కూడా ఏదో విధంగా ఇబ్బంది పడుతూ, నాలుగున్నర సంవత్సరంలో వేరే రాష్ట్రాలకు వలస పోయారు అంటే రాష్ట్ర పరిస్థితి ఈ విధంగా ఉంటే "సైకో రెడ్డి సిద్ధమంటాడు". సిద్ధంగా ఉండు జగన్ రెడ్డి, నీ ప్యాలెస్ కి ప్యాకప్ అవ్వటానికి సిద్ధంగా ఉండు, జగన్ రెడ్డి ప్రజా తీర్పును ఆహ్వానించడానికి ప్రజలచే చెప్పు దెబ్బలు తినడానికి సిద్ధంగా ఉండు జగన్ రెడ్డి, నీ దొంగల ముఠా జైలుకు వెళ్లడానికి అదే తిహారి జైలు చంచలగూడా చాయిస్ ఇస్ యువర్స్ బకాసున్ని మించి పోయాడు పాపాల జగన్ రెడ్డి, ఎదురిస్తే ,మాట్లాడితే నోరు నొక్కేసి రాజకీయం వేలెత్తి ప్రశ్నిస్తే సంకెళ్లు రాజకీయం ఇంకా ఇవేనా, నీకు ఇక నీకు మిగిలింది 60 రోజులు మాత్రమే. గుంటూరు విద్య వైద్య ప్రధాన కేంద్రం అలాంటిది గజానికో గుంత, ఇంకా గుంటూరు రోడ్డుపై ప్రయాణించడం అంటే ప్రమాదం కొని తెచ్చుకోవటమే, ఎన్నికల ముందు ఈ జగన్మోహన్ రెడ్డి చెప్పి మాట ఏంటి, ఏది పెంచను సుపరిపాలన అందిస్తానన్నాడు, చెత్త మీద పన్ను వేశాడు, కరెంటు చార్జీలు పెరుగుతూనే ఉన్నాయి, పెరిగాయా లేదా, కరెంట్ చార్జీలు, విద్యుత్ రేట్లు, ఆర్టీసీ బస్సు చార్జీల పెంపు, రిజిస్ట్రేషన్ రేట్లు, ఆస్తి పన్ను, చేత పన్ను, నీటి పన్ను, రవాణా పన్ను ,పెట్రోల్, డీజిల్, అన్ని పెరిగినాయి 200 రూపాయలు వచ్చే కరెంటు బిల్లు ఇప్పుడు ఎంత 1000/- రూపాయలు ఇప్పుడు ఐదు రెట్లు పెరిగింది తొమ్మిది సార్లు కరెంట్ ఛార్జ్ పెంచాడు. చెత్త పన్నుతో సహా అన్ని పెంచాడు ఈ సైకో. కరెంటు కోతలేని చోటు లేదు. కరెంటు బిల్లులపై ప్రభుత్వాన్ని తిట్ట నోరు లేదు ఈ రెండు జరగని ఊరే లేదు మన గుంటూరు జిల్లాలో అర్థమైందా జగన్ రెడ్డి అర్థం కాకపోతే, ప్రజలు నిన్ను బంగాళాఖాతంలో కలిపేస్తారు గుంటూరు జిల్లా గత ప్రభుత్వ హయాంలో ఉన్నప్పుడు సస్యశ్యామలంగా ఉండేది. ఇప్పుడు సరైన రోడ్లు లేవు. రైతులకు సకాలంలో నీళ్లు ఉండటం లేదు విద్యావ్యవస్థ విద్యరంగం మెరుగుపడలేదు. గుంటూరు కాస్త గుంతలూరు అయింది. యువతకు సరైన ఉద్యోగ ఉపాధి లేకుండా గంజాయి కి అలవాటు చేశావు. కల్తీమద్యం ఏరులై పారుతుంది. 27 ఎస్సీ, ఎస్టీల పథకాలు ఎత్తేశారు. ఇంకా నా ఎస్సీలు నా ఎస్టీలు అంటున్నావ్ ఏమిటి జగన్ రెడ్డి ? ప్రజల తమ ఆందోళన వ్యక్తం చేసే జవాబుదారితనాన్ని కోరాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రస్తుత పరిస్థితి విషాద పాలన, సవాలు చేసే రాజకీయ చర్చకు పిలుపునిస్తుంది. ఈరోజు మనం తీసుకొని నిర్ణయాలు మన రాష్ట్ర భవిష్యత్తు నిర్ణయిస్తాయి, అనే విషయాన్ని మర్చిపోకూడదు నిర్మాణాత్మక రాజకీయ చర్చలు పాల్గొనటం విధానాన్ని ప్రశ్నించడం, అధికారంలో ఉన్న వారిని, వారి చర్యలకు బాధ్యులను చేయటం మన బాధ్యత, గుంటూరు ప్రజలు మీ వైపు నుంచి నేను బాధ్యత తీసుకుంటాను టిడిపి బాధ్యత తీసుకుంటుంది ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సైబరాబాద్ ఏర్పాటుపై చంద్రబాబు నాయుడు దృష్టి పెట్టడం ఆయన ముందుచూపు వైఖరికి అద్దం పడుతుంది. సాంకేతిక పూర్వగతి పట్ల ఆయన నిబద్ధత ప్రపంచవ్యాప్తంగా గుర్తుకు తీసుకురావడమే కాకుండా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుంది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సైబరాబాద్ ఏర్పాటు పై చంద్రబాబు నాయుడు దృష్టి పెట్టడం ఆయన ముందుచూపు వైఖరికి అద్దం పడుతుంది. సాంకేతిక పురోగతి పట్ల ఆయన నిబద్ధత ప్రపంచవ్యాప్తంగా గుర్తుకు తీసుకురావటమే కాకుండా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించింది సన్ రైజ్ స్టేట్ విజన్ కేవలం నినాదం మాత్రమే కాదు. ఆంధ్రప్రదేశ్ను ఆర్థిక శక్తిగా మార్చే నిబద్ధత చంద్రబాబు నాయుడు గారి హయాంలో వివిధ వర్గాలకు ముఖ్యంగా రైతులు మహిళలు అణగారిన వర్గాలకు మేలు చేసే సంక్షేమ పథకాలను అమలు చేశారు. ప్రతి పౌరుడు అభ్యున్నతి ధ్యేయంగా టిడిపి ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి అంతా కాదు మరో 60 రోజుల్లో మళ్లీ శ్రీరామరాజ్యం వస్తుంది. అప్పుడు వైసీపీ ప్యాకప్ – జగన్ లాకప్ అని కోవెలమూడి రవీంద్ర ఎద్దేవా చేయగా సభలోని ప్రజల నుండి హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి.

# ట్రాఫిక్ పోలీసులకు మైక్ సెట్ అందించిన రమేష్ హాస్పటల్



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు నగరం వెస్ట్ ట్రాఫిక్ పోలీస్ లకు రమేష్ హాస్పటల్ యాజమాన్యం ఉదారంగా మైక్ సెట్ ను అందించింది. స్టేషన్ పరిధి ఎం.టి.బి సెంటర్ నందు ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఈ విషయాన్ని గుంటూరు వెస్ట్ ట్రాఫిక్ పోలీసులు మైక్ సెట్ సమకూర్చాల్సిందిగా రమేష్ హాస్పిటల్ యాజమాన్యంను కోరారు. వారు వెంటనే స్పందించి మానవతా దృక్పథంతో అనౌన్స్ మెంట్ మైక్ సెట్ ను సిఐ శ్రీనివాస్ రావుకు అందజేశారు. హాస్పటల్ యాజమాన్యం కు వెస్ట్ ట్రాఫిక్ పోలీసులు కృతజ్ఞతలు తెలియచేశారు.

# సీఎంలో సభలో పాల్గొన్న మన్నవ



గుంటూరు, మేజర్ న్యూస్ : పొన్నూరు నియోజకవర్గంలో జరిగిన టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు "రా కదలిరా" బహిరంగ సభ కార్యక్రమంలో సోమవారం పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు మన్నవ మోహనకృష్ణ తదితరులు. .

# క్యాబినెట్ సమావేశంలో ఐ ఆర్ 30% ప్రకటించాలి




గుంటూరు, మేజర్ న్యూస్ : ఈనెల 31వ తేదీన జరిగే రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగులకు , విశ్రాంత ఉద్యోగులకు ఐ ఆర్ 30% ప్రకటించాలనీ. ఏపీజీఇఏ గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్ బాష సోమవారం కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా కార్యాలయం నందు ఈరోజు జిల్లా అధ్యక్షులు చాంద్ బాష పత్రికా ప్రకటన విడుదల చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 31-1-2024న జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగులకు సంబంధించిన %×=% 30% మధ్యంతర భృతి ప్రకటన చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల సమస్యలన్నింటిపై చర్చించి ఉద్యోగులకు తగిన న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులు కూడా ప్రభుత్వంలో భాగస్వాములే అనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించి వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ఉద్యోగులను కుడా ప్రాధాన్యత వర్గం గా పరిగణించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చాంద్ బాష ,జిల్లా కార్యదర్శి కెవిఎస్ శివారెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కరిముల్లాషాఖాదరి ,జిల్లా ఉపాధ్యక్షులు హుస్సేన్ ఖాన్, నగర శాఖ అధ్యక్షులు వై. నాగేశ్వరరావు, నగర శాఖ సంయుక్త కార్యదర్శి లక్ష్మీనారాయణ మరియు నగరశాఖ కోశాధికారి భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నసీర్ ఆధ్వర్యంలో రా కదలి రా సభకి వేలాదిగా తరలి వెళ్లిన తెదేపా కార్యకర్తలు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇంచార్జ్ మొహమ్మద్ నసీర్ గారి ఆధ్వర్యంలో పొన్నూరు నియోజకవర్గంలో జరిగే రా కదలిరా బహిరంగ సభకు భారీ జన సనందోహతో ర్యాలీగా వేలాదిగా తరలి వెళ్లిన నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఈ సంద ర్భంగా నసీర్ గారు మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు కోసం తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని కాపాడుకో వడానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్ర బాబునాయుడు గారు పిలుపునిచ్చిన రా కదలిరా బహిరంగ సభకు ఈరోజు గుంటూరు తూర్పు నియోజకవర్గం నుండి వేలాదిమందిగా తరలి వెళ్తున్నామని రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షించే ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వామ్యం కావాలని యువత జీవితాలు మెరుగుపడాల ంటే మళ్లీ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గారి రావాల్సి ఉందని ఈరోజు చంద్రబాబు నాయుడు గారి మహిళలు వృద్ధులు యువత పెద్ద ఎత్తున తరలి వస్తున్నారని జగన్ రెడ్డిని తరిమికొట్టడానికి ప్రతి ఒక్కరం ఇందులో భాగస్వామ్యం కావాలని తెలియజేశారు

# ఈవీఎంల తనిఖీ



గుంటూరు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మాసాంత తనిఖీలలో భాగంగా శనివారం గుంటూరు ఆర్డీవో కార్యాలయం ఆవరణలోని ఇవియంలు భద్రపరిచిన గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి తనిఖీ చేసారు. గోడౌన్ షట్టర్లకు వేసిన తాళాల సీళ్ళును పరిశీలించారు. ఇవియంల భద్రత విషయంలో రాజీపడకుండా అవసరమైన అన్ని చర్యలు పకడ్బందీగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ అగ్నిమాపక శాఖాధికారి కృష్ణారెడ్డి , గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ సాంబశివరావు, ఆర్ అండ్ బి డిప్యూటీ ఈఈ నాగిరెడ్డి, కలక్టరేట్ కో ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ శిరీష , రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## కాలుష్య రహిత రోడ్ల నిర్మాణానికి చర్యలు



గుంటూరు, మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో పర్యావరణహితంగా కాలుష్యరహిత రోడ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం ఎన్ క్యాప్ నిధులతో కలెక్టరేట్ రోడ్ల మరమ్మత్తులు , ఇన్నర్ రింగ్ రోడ్ ఏర్పాటు పనులకు కలక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి , సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి తో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ, కాలుష్య రహిత నగరాల్లో భాగంగా నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం(ఎన్.క్యాప్) ద్వారా నూతన రోడ్లకు కేటాయించిన రూ.30 లక్షల నిధులతో నిత్యం ప్రజల రాకపోకలు చేసే జిల్లా కలెక్టరేట్, వ్యవసాయ శాఖ, ఆర్.డి.ఓ., ఈవిఎం గోడౌన్, రిజిస్ట్రార్ కార్యాలయం, జిల్లా విద్యా శాఖ కార్యాలయం వైపుగా ఇన్నర్ రింగ్ రోడ్ ను మెయిన్ రోడ్ వరకు నూతన రోడ్ నిర్మాణం చేయనున్నామని తెలిపారు. ఇప్పటికే సదరు ప్రాంతాల్లో రోడ్ బాగా గోతులతో ఉందని, రానున్న సాధారణ ఎన్నిలల్లో ఎన్నికల సామాగ్రిని ఈవిఎం గోడౌన్ కి చేర్చడం, జిల్లా కార్యాలయాలకు వచ్చే ప్రజలకు, అధికారులకు కూడా రోడ్ ఏర్పాటు ద్వారా సమస్య పరిష్కారమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్ చార్జ్ ఆర్డీఓ లక్ష్మీ కుమారి , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కే.స్వాతి , ఆర్డీఓ పి. శ్రీఖర్ , పీడీ డ్వామా వెంకట శివరామి రెడ్డి , పీడీ డీఆర్డీఏ హరిహరనాథ్ , హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వేణుగోపాల్ , సాంఘీక సంక్షేమ శాఖ డీడీ మధుసూధనరావు, జిల్లా ఉపాధి అధికారి రఘు , జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ ఎస్.ఈ బ్రహ్మయ్య , ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్.ఈ సురేష్ , డిఈఓ శైలజ, డిఎస్ఓ కోమలి పద్మ , డియం అండ్ హెచ్ఓ డా. విజయలక్ష్మీ , జిఎంసి డిప్యూటీ కమిషనర్ టి.వెంకట కృష్ణయ్య, డిఈఈ రమేష్ బాబు లీడ్ బ్యాంక్ మేనేజర్ మహిపాల్ రెడ్డి , జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వైకాపా ఎమ్మెల్యేల పిటిషన్‌పై విచారణ వాయిదా

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : వైకాపా ఎమ్మెల్యేలు దాఖలు చేసిన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణ వాయిదా వేసింది. శాసనసభ సభ్యత్వం ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలంటూ అసెంబ్లీ స్పీకర్ జారీ చేసిన నోటీసులను సవాల్ చేస్తూ ఎమ్మెల్యేలు ఉండవల్లి శ్రీదేవి, ఆనం రామనారాయణ, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. మండలి ఛైర్మన్ జారీ చేసిన నోటీసులను ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య ఉన్నత న్యాయస్థానంలో సవాల్ చేశారు. వీటిపై సోమవారం వాదనలు కొనసాగాయి. ధర్మాసనం స్పందిస్తూ.. ఈ దశలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశించిన కోర్టు.. తదుపరి విచారణను వాయిదా వేసింది.

## మానవతా దృక్పథాన్ని చాటుకున్న ఎమ్మెల్యే సుచరిత



మేడికొండూరు, మేజర్ న్యూస్: ప్రతిపాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త మేకతోటి సుచరిత మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. ఆదివారం ఫిరంగిపురం మండలం తక్కెళ్ళపాడు గ్రామంలోని నూతన గ్రామ సచివాలయాన్ని ప్రారంభించేందుకు బయలుదేరిన మేకతోటి సుచరిత మేడికొండూరు మండలం పేరేచర్ల కూడలి వద్దకు వచ్చేటప్పటికి ఆమె ఎదుట రోడ్డు ప్రమాదం జరిగింది. దీన్ని గమనించిన ఎమ్మెల్యే సుచరిత వెంటనే తన వాహనాన్ని ఆపి ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రుడిని పరామర్శించారు. అనంతరం తన సొంత వాహనంలో హాస్పిటల్ కి తరలించారు. ఎమ్మెల్యే సుచరిత మానవతా దృక్పథాన్ని చూసిన స్థానికులు ఎంతో ఆశ్చర్యంగా చెప్పుకున్నారు. ఇటువంటి మానవతా దృక్పథం కలిగిన శాసన సభ్యురాలు తమ నియోజకవర్గానికి కావాలని కోరుకుంటున్నారు.

# పేదల.స్థలాలను త్వరగా రిజిస్ట్రేషన్ చేయాలి



గుంటూరు, మేజర్ న్యూస్ : జిల్లాలో నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళ పథకంలో మంజూరు చేసిన స్థలాల రిజిస్ట్రేషన్ చేసేందుకు అవసరమైన చర్యలు పకడ్బందీగా, ప్రణాళిక ప్రకారం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి , సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి తో కలసి పేదలందరికీ ఇళ్ళ పథకం ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్, వైద్యారోగ్యశాఖ, మహిళాభివృద్ధి , శిశుసంక్షేమ శాఖ, విద్యాశాఖ లపై సబ్ కలెక్టర్, ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, జిల్లా , మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పేదలందరికీ ఇళ్ళ పథకం ద్వారా దాదాపు 1,43,000 స్థలాలు మంజూరు చేసి పట్టాలు అందించటం జరిగిందని, వీటి అన్నింటిని రిజిస్ట్రేషన్ చేసి రిజిస్ట్రేషన్ డీడ్ లో అందించాల్సి ఉందన్నారు. రిజిస్ట్రేషన్ కు సంబంధించి ప్రీ యాక్టివిటీస్ లో భాగంగా స్థలాలకు హద్దులు, మ్యాపింగ్ పెండింగ్ లేకుండా వెంటనే పూర్తి చేసేలా పట్టణాల్లో మున్సిపల్ కమిషనర్లు, మండలాల్లో తహశీల్దార్లు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. సోమవారం సచివాలయాల్లో స్థలాల మాక్ రిజిస్ట్రేషన్ నిర్వహించటం జరిగిందని, మంగళవారం నుంచి క్లస్టర్ల వారీగా సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు ప్రారంభించాలన్నారు. మంజూరు చేసిన ఇళ్ళకు అనుగుణంగా రిజిస్ట్రేషన్లు ఫిబ్రవరి 9వ తేదీ నాటికి పూర్తి చేసేందుకు అవసరం మేరకు కంప్యూటర్లు, అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలలో మౌలిక సౌకర్యాల పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు 2 నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం వాలంటీర్ల సర్వే, క్యాంపులపై అవగాహన కల్పించటం, క్యాంపులలో స్క్రీనింగ్ పరీక్షలు, వైద్యపరీక్షలు సక్రమంగా నిర్వహించాలన్నారు. డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డుల పంపిణీ వేగవంతం చేయాలన్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ పేదలందరికీ ఇళ్ళ పథకంలో ఇప్పటికీ హద్దులు, మ్యాపింగ్ కు సంబంధించి స్థలాలకు హద్దులు, మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేసి రిజిస్ట్రేషన్లుకు సిద్ధం చేయాలన్నారు. స్థలాలు రిజిస్ట్రేషన్లు వేగవంతంగా చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.

# ఇచ్చేది మూరెడు..!మెనూ బారెడు..!







గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో) : ఇంట్రో..........మెనూ చూస్తే బారెడు.. కేటాయింపులు చూస్తే జానెడు.. ఏం పెడతారు.. ఎలా పెడతారు.. కనీస ఆలోచన లేదు.. ఇక చిన్నారికి నెలకూ కూరగాయలు, పోపులకు కేవలం ఇచ్చేది రూ.45.. అదే గర్భిణీకి అయితే రూ. 112.50.. ఒక పక్క బయట మార్కెట్‌లో ధరలు మండిపోతున్నాయి... కేజీ కూరగాయలు కొనడమే గగనం.. ఈ నేపథ్యంలో అంగన్‌వాడీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. వండి పెట్టలేమని చెబుతున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో మధ్యాహ్న భోజన ప?థకం మళ్లీ ప్రారంభమైంది. పూర్వ ప్రా?థమిక పాఠశాలల విద్యార్థులతో పాటు గర్భిణులు, బాలింతలకు కూడా పోషక విలువలు కలిగిన ఆహారం అం దించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. గతంలోనే ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించినప్పటికి కరోనా మహమ్మారి కారణంగా దాదాపు రెండేళ్లుగా లబ్ధిదారులకు డ్రై రేషన్ అందించారు. గతకొద్ది నెలలుగా చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో భోజనం వండిపెడుతున్నారు. అయితే గర్భిణులు, బాలింతలకు మధ్యాహ్న భోజనం అంగన్‌వాడీ కేంద్రాల్లోనే వండి వడ్డించాలని ప్రభుత్వం తాజాగా ఆదేశాలివ్వడంతో పాటు మెనూ కూడా నిర్ణయించింది. అనే అంగన్వాడి కేంద్రాల్లో వండి పెట్టే భోజనం తినేందుకు గర్భిణులు తల్లులు ముందుకు రావడం లేదని తెలిసింది, మెనూ ప్రకారం ఒక్కో కేంద్రంలో రోజుకు కనీసం 30 మందికైనా ఆయాలు మధ్యాహ్న భోజనం తయారు చేయాల్సి ఉంటుంది. దీనికి తోడు కోడిగుడ్లు ఉడికించడం కూడా ఆయాల బాధ్యతే. అయితే ఒక్క ఆయాతో ఈ పనులు నిత్యం ఏ విధంగా సాగుతాయన్న ప్రశ్న తలెత్తుతోంది.ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేసేందుకు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీలను ఏర్పాటు చేశారు. అయితే అంగన్ వాడీ కేంద్రాల్లో ఒక్క ఆయా మాత్రమే చిన్నారులను వారి ఇంటి నుంచి



తీసుకొచ్చి తిరిగి ఇంటికి పంపడం, భోజనం అనంతరం చిన్నారుల చేతులు శుభ్రపర్చడం వంటి పనులు నిర్వర్తించాల్సి ఉంటుంది. దీంతో పాటు మధ్యాహ్న భోజనం తయారు చేసిన వంట పాత్రలను తిరిగి శుభ్రపర్చడం వంటి అదనపు పనులు ఆయా లకు భారంగా కానున్నాయి. దీంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. మేం చేయాలని చెబుతున్నారు.

**ముందు పెట్టుబడి పెట్టాల్సిందే...**

మధ్యాహ్న భోజనానికి అవసరమైన బియ్యం, కందిపప్పు, నూనె,కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేస్తోం ది. అయితే కూరగాయలు,పోపులు, గ్యాస్‌ను అంగన్‌వాడీలు ముందుగా పెట్టుబడి పెట్టి కొనుగోలు చేయాల్సిందే. నెలంతా ఖర్చు చేసి మాసానంతరం బిల్లులు సమర్పిస్తే ప్రీ స్కూల్ పిల్లలు ఒక్కొక్కరికి రోజుకు కూరగాయలకు రూ.1.25 పైసలు, పోపులకు 25 పైసలు, గర్భిణులు, బాలింతలకు కూరగాయలకు రూ.3, పోపులకు 75 పైసలు వంతున ప్రభుత్వం చెల్లిస్తుంది. అంటే నెలకూ ఒక్కొక్క చిన్నారికి రూ.45, గర్భిణు లకు రూ.112.50 చెల్లిస్తారనమాట. కొత్తగా పథకం ప్రారం భించినా పాత మెనూనే అమలు చేస్తున్నారు.

**వారం మెనూ ఇలా..**

ఒక్కొక్క రోజు ఒక్కొక్క పోషక విలువలు కలిగిన కూరగాయలు, ఆకు కూరలతో భోజనం ఉండేలా మెనూ రూపొందించారు. సోమవారం తల్లులకు అన్నం, దోసకాయ పప్పు, కోడిగుడ్డు కూర, 200 మి.లీ. పాలు అందిస్తారు. పిల్లలకు అన్నం దోసకాయ పప్పు, ఉడికించిన కోడి గుడ్డు-1, 100 మి.లీ పాలు ఇస్తారు. మంగళవారం అన్నం, టమాటా పప్పు, కోడి గుడ్డు కూర, 200 మి.లీ పాలు, పిల్లలకు : పులిహొూర, టొమాటో పప్పు, ఉడికించిన కోడి గుడ్డు-1, 100 మి.లీ పాలుబీ బుధవారం అన్నం, ఆకుకూర పప్పు, కోడి గుడ్డు కూర, 200 మి.లీ పాలు, పిల్లలకు అన్నం, ఆకుకూర పప్పు, ఉడికించిన కోడి గుడ్డు-1, 100 మి.లీ పాలుబీ గురు వారం తల్లులకు ఎగ్‌ఫ్రైడ్ రైస్, ఆకుకూర కూరగాయలతో సాంబారు, 200 మి.లీ పాలు, పిల్లలకు అన్నం ఆకుకూర, ఉడికించిన కోడి గుడ్డు-1, 100 మి.లీ పాలుబీ శుక్రవారం అన్నం, బీరకాయ లేదా మునగాకు లేదా పాలకూరతో గుడ్డు కూర, 200 మి.లీ పాలు, పిల్లలకు అన్నం, సొరకాయ పప్పు, ఉడికించిన కోడి గుడ్డు-1, 100 మి.లీ పాలు, శనివారం తల్లులకు వెజిటబుల్ రైస్, ఆకుకూర, కూరగాయలతో సాంబారు, 200 మి.లీ పాలు, పిల్లలకు వెజిటబుల్ రైస్, ఆకుకూర, ఉడికించిన కోడిగుడ్డు-1, 100 మి.లీ పాలను అందించనున్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం తప్పనిసరిగా ప్రతిరోజు అందించాలి.

రాష్ట్రంలో మాతా శిశు మరణాలు తగ్గించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్టు అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా చాలామంది గర్భిణీలు, బాలింతలు, అంగన్వాడీ కేంద్రాలకు వచ్చి భోజనం చేయడానికి సుఖంగా లేరని అధికారులకు సమాచారం అందుతుంది. కరోనా కారణంగా గత రెండు సంవత్సరాల నుంచి అంగన్వాడీ కేంద్రాలలో నమోదైన గర్భిణీ స్త్రీలకు, బాలింతలు, చిన్నారులకు మెనూ పదార్థాలు నేరుగా వారికే అందజేశారు.

# ఎంపీ కేశినేని నాని వ్యాఖ్యలకు మండల టీడీపీ నాయకుల ఖండన




**నందిగామ, జనవరి 29, మేజర్ న్యూస్:** పట్టణంలోని రైతుపేట టీడీపీ కార్యాలయంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) వ్యాఖ్యలను ఖండించారు. మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తో కలిసి పత్రిక ప్రతినిధులతో నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామన్ మాట్లాడుతూ అధికారం చేపట్టి నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలల పాటు ప్రజల పట్ల, మీ గెలుపు కోసం అహరహారం శ్రమించిన సహా నాయకుల పట్ల కూడ ఏమాత్రం కనికరం, లేకుండా ఇంతకాలం దురహంకారం తో పరిపాలించి ఎన్నికలు సమీపించే వేళలి “ఆత్మీయులను వెతుక్కునే సమావేశాన్ని శ్రీకరంలో పెట్టి ఉత్తర కుమారుడిలా ప్రగల్భాలు పలకడం హాస్యాస్పదంగా ఉందనీ మండల పార్టీ నాయకులు పేర్కొన్నారు. అధికారంలో ఉన్న పార్టీతో కుమ్మక్కైన మీరు నిరాధారమైన ఆరోపణలు నిజాయితీకి మారుపేరైన ఉమాపై చేయడం సిగ్గుచేటు. ఈ విమర్శలను నందిగామ మండల తెలుగుదేశం పార్టీ తరుపున ఖండించారు. పాలించే విధానం సక్రమం కాదు కాబట్టి గత నాలుగున్నర సంవత్సరాల నుండి వైసీపీ నాయ కులు, సర్పంచులు, వార్డు మెంబర్లు పదేపదే తిరుగుబాట్లు చేస్తున్నారు, ఆవేదనతో కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. వంద పడకల ఆసుపత్రి, కేంద్రీయ విద్యాలయం గురించి గత నాలుగు సంవత్సరాల నుండి పేపర్లలో చేస్తున్న హడావుడే కానీ ఆచరణలో ఒక్క అడుగు కూడా ముందుకి పడిందే లేదు. ఉన్న ఆసుపత్రిలో నైనా అదనంగా ఒక్క పడక కూడా రాలేదు. ఉన్న రోడ్లలో నాలుగు రోడ్లను విస్తరిస్తామని చెప్పి అదే ఘనకార్యంగా భారీ ప్రచారం మైతే చేసుకున్నారు తీరా చివరికి అందులో రెండు రోడ్లు మాత్రమే సవా లక్ష లోపాలతో పూర్తి చేస్తున్నారు. మిగిలిన రెండు రోడ్లు కేవలం ప్రారంభోత్సవానికి మాత్రమే నోచుకున్నాయి తప్ప పనులైతే ప్రారంభమే కాలేదు. 60 శాతం తెలుగు దేశాన్ని ఖాళీ చేయిస్తానని చివరికి తమ వెంట ఓ ఆరుగురిని కూడా తీసుకెళ్లలేని దుస్థితిని ప్రజలందరూ చూశారనీ ఇప్పటికైనా మీరు చేసిన ఆరోపణలను వెన్నకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామన్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు, మాజీ ఎంపీపీ మన్నెం కళావతి, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు వేల్పుల బిక్షాలు, ఐతవరం గ్రామ పార్టీ అధ్యక్షులు అంకురావు మొవ్వ పూర్ణయ, ఎస్సీ సెల్ నాయకులు ప్రభుదాసు, తక్కలపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు గరిమిడి ప్రభాకర్ రావు, లింగాలపాడు భాస్కర్, మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బాలశివశంకర్ భగవాన్‌కు ప్రత్యేక పూజలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** బాలశివ శంకర్ భగవాన్‌కు విశేష పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. మండల పరిధిలోని దక్షిణచిరువోల్లంక, మోపిదేవి మండల పరిధిలోని కోసూరువారిపాలెం కృష్ణా నదీపాయల నడుమ స్వయంగా వెలసిన బాలశివశంకర్ భగవాన్‌కు ఉత్తరాయనం, హేమంత ఋతువు, పుష్యమాసం, బహుళపక్షం చవితితిధిని పురస్కరించుకుని సోమవారం పురస్కరించుకుని ఆలయ నిర్వాహకురాలు గుడిసె విజయలక్ష్మీ ఆలయ అర్చకులు కాళీభట్ల సుబ్బయ్యశాస్త్రి లు ముందుగా కృష్ణానదీజలాలలతో అభిషేకించి నవవిధ అభిషేకాలు, అర్చనలు, గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని విశేషంగా అలంకరించారు. భక్తులు సుదీర్ఘ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయ ఆవరణలో గల గణపతి, కుమారస్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి నాగేంద్రస్వామి పుట్టలో పాలు పోసి మ్రొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్వామి వార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ నిర్వాహకురాలు గుడిసె విజయలక్ష్మీ స్వయంగా పర్యవేక్షించారు.



## ఘనంగా వేటూరి సుందరాంమూర్తి జయంతి వేడుకలు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** సినీ, గేయ రచయిత వేటూరి సుందరాంమూర్తి జన్మదిన వేడుకలను గాంధీక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం వేటూరి జయంతిని పురస్కరించుకుని గాంధీక్షేత్రంలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ వేటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి మాట్లాడారు. వేటూరి మన ప్రాంత వాసి కావడం, ఆయన ఎన్నో పాటలను రాశారని అలాంటి మంచి వ్యక్తి మన మధ్యన లేకపోవడం దురదృష్టకరం అన్నారు. వేటూరి సిని పరిశ్రమకు చేసిన సేవలు ఎనలేనివి అని ఆయన ఎన్నో సేవాకార్యక్రమాలను ప్రజలకు చేరువచేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.సి సెల్ జిల్లా నాయకులు మాచవరపు ఆదినారాయణ, యలవర్తి చిన్న, పులిగడ్డ నాంచారయ్య, రేపల్లె అంకినీడులతో పాటు పలువురు ఆ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# గెలుపే ధ్యేయంగా పయనిస్తున్న గుడివాడ టీడీపీ - జనసేన నాయకులు







**నందివాడ మేజర్ న్యూస్:** గుడివాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో మండల కేంద్రమైన నందివాడ గ్రామంలో బాబు ష్యురిటి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేస్తున్న వెనిగండ్ల రాముకు టీడీపీ నాయకులు కార్యకర్తలు జనసెన నాయకులు కార్యకర్తలు తీన్మార్ డప్పుల మధ్య టపాసులు కాలుస్తూ ఘన స్వాగతం పలికారు. టీడీపీ జనసేన పార్టీల శ్రేణులతో కలిసి ఎన్టీఆర్, అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించి,ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుని, టీడీపీ జనసేన మినీ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు నాయకులు వివరించారు. మంగళ హారతులు,పూల మాలలతో వీధి వీధినా రాముకు ఘన స్వాగతం లభించింది. నియోజకవర్గ ప్రజల అభివృద్ధిని కోరుకుంటు దేవాలయాల్లో పూజలు, చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. గ్రామంలో ఇంటింటికి వస్తున్న రాముతో గెలుపు నీదే అంటూ గ్రామ ప్రజలు మహిళలు రాముని ఆశీర్వదిస్తున్నారు. గ్రామంలో రాము పర్యటనలో పెద్ద సంఖ్యలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, గుడివాడ అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఆరెకపూడి రామశాస్త్రులు, నందివాడ మండల టీడీపీ అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు,జనసేన పార్టీ అధ్యక్షుడు యస్.తారకరామారావు, గుడివాడ జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, నాయకులు కొదమల గంగాధర్, నందివాడ టీడీపీ నాయకులు వేములపల్లి కోదండరామయ్య,చాత్రగడ్డ రవికుమార్,కొల్లి సుధాకర్,దారం శీను,నంబూరి రాకేష్,కొండలు,నేరుసు నాగరాజు,తాటికొండ శ్రీనివాసరావు, వీర్ల శివ, వీర్ల లోకేష్,మందపాటి నాగరాజు,కొల్లి రమ్య,మలిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కాకరాల సురేష్, యలమంచిలి సతీష్, మశిముక్కు వేణు,రాధాకృష్ణ, ఏసుపాదం,యార్లగడ్డ రవి,రామరాజు, యార్లగడ్డ సుధారాణి,నందివాడ మండల క్లస్టర్ ఇంచార్జ్ లు ఉప్పల వెంకటేశ్వరావు,తుమ్మల మురళి, నందివాడ తెలుగు యువత అధ్యక్షుడు దుర్గారావు, గుడివాడ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సింగవరపు ప్రభాకర రావు, గురుముడి మాధవ,బాబు రావు, రంగారావు నందివాడ యూనిట్ ఇంచార్జ్ రాయపాటి రమేష్,జనసేన నాయకులు నాగరాజు, సుబ్రమణ్యం,తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ,అనుబంధ విభాగాల నేతలు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ప్రజల నుండి అందే స్పందన అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజా బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్వో పెద్దిరోజా, జడ్పీ సీఈవో వి జ్యోతిబసు, ముడా విసి రాజ్య లక్ష్మిలతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ప్రజల విజ్ఞ ప్తులను ఎంతో ఓపిగ్గా ఆలకించి సంబంధిత అధికారులను పిలిపించి వారి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ డ్వామా పీడీలు, పిఎస్ఆర్ ప్రసాద్, సూర్యనారాయణ, డి.ఎస్.ఓ పార్వతి, డిపిఓ నాగేశ్వర నాయక్, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, ఐసి డిఎస్‌పిడి సువర్ణ, ఉద్యాన అధికారి జ్యోతి, జిల్లా పశుసంవర్ధక అధికారి శ్రీ నివాసరావు, డిసిఓ ఫణికుమార్, ధూర్జటి ఫణి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు పంపిణీ చేయబడిన ప్లాట్లు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఏర్పాట్లు ముమ్మరంగా చేపట్టాలి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకం కింద జిల్లాలో లబ్ధిదారులకు పంపిణీ చేయబడిన ప్లాట్లు రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టుటకు ఏర్పాట్లు ముమ్మరంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. భూ పరిపాలన ముఖ్య కమిషనర్ సాయి ప్రసాద్ సోమవారం జిల్లా కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో పంపిణీ చేయబడిన స్థలాలకు సంబంధించిన డేటా బేస్ లో ప్రతి లబ్ధిదారు పేరుకు ఎదురుగా ప్లాట్ నెంబరు, దాని హద్దులు తప్పనిసరిగా ఉండాలని, ఆ విధంగా లేని వాటికి ప్లాట్ నెంబరు హద్దులు నమోదు చేయాలని అన్నారు. లబ్ధిదారుల పేరు, ప్లాట్ నెంబరు, దానికి హద్దులు ఉన్న డేటాను కన్ఫర్మేషన్ చేయాలని, తద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టుటకు వీలవుతుందన్నారు. ప్రతి గ్రామ,వార్డు సచివాలయంలో నమూనా రిజిస్ట్రేషన్ నిర్వహించాలన్నారు. రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభమయ్యాక ఒకేసారి రద్దీ ఏర్పడకుండా ప్రణాళికాబద్ధంగా రిజిస్ట్రేషన్ చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం జాయింట్ కలెక్టర్, ఆర్‌డిఓలు రోజువారి పర్యవేక్షించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితోనే గాంధీజీ కన్న కలలు సాకారం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితోనే గాంధీ జీ కన్న కలలు సాకారం అవుతాయని శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. మండల పరిధిలోని వేకనూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. 43.50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని సోమవారం సింహాద్రి ప్రారంభించి మాట్లాడుతూ నిరు పేదలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవానికి అందాలనే ఉద్దేశ్యంతో గ్రామీణ ప్రాంతాల్లో సచివాలయం, వెల్‌నెస్ సెంటర్, రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి గ్రామాల యొక్క రూపు రేకలను మారుస్తున్నారన్నారు. గత 5 సంవత్సరాలుగా సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో సేవలను అందిస్తున్న ఘనత దేశ వ్యాప్తంగా మన రాష్ట్రానికే దక్కిందన్నారు. వాలంటీర్ల వ్యవస్థ పనితీరుపై పక్క రాష్ట్రాలన్నీ మన రాష్ట్రం వైపే చూస్తున్నాయని సింహాద్రి అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా గుంటూరు జిల్లాల రైతు విభాగ జోనల్ ఇన్‌చార్జ్ కడవకొల్లు నరసింహారావు, ఎం.పి.పి తుంగల సుమతీదేవి, జడ్.పి.టి.సి చింతలపూడీ లక్ష్మీనారాయణ, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాషా, పార్టీ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, ఎం.పి.టి.సి వర్రె నరేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు తుంగల వేణు, గరికిపాటి వెంకటేశ్వరరావు (పెద్దబ్బాయి), గరికిపాటి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రశేఖర్ రావు మృతి అత్యంత బాధాకరం



**చల్లపల్లి/ఘంటసాల, మేజర్ న్యూస్ :** గొర్రెపాటి విద్యాట్రస్ట్ నిర్వాహకులు గొర్రెపాటి చంద్రశేఖరరావు మృతి అత్యంత బాధాకరమని మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. సోమవారం గొర్రెపాటి చంద్రశేఖరరావు మృతి చెందగా, ఆయన పార్థివ దేహాన్ని మాజీ మంత్రి సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయనతో ఉన్న అనుబంధాన్ని విలేకరులకు తెలియజేశారు. ఆచార్య ఎన్.జి.రంగా శిష్యునిగా మెలిగారని, కిసాన్ వెంకట సుబ్బయ్యతో చంద్రశేఖర్రావుకు బంధుత్వం ఉందని తెలిపారు. చిన్నప్పటి నుంచే రైతాంగ సమస్యల పట్ల ఆసక్తి కలిగి ఉండేవారని తెలిపారు. స్వతంత్ర పార్టీలో జనతా పార్టీలో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరి రాజకీయం గానూ, గ్రామాభివృద్ధిలోనూ ప్రముఖ పాత్ర పోషించేవారని తెలిపారు. గ్రామ పెద్దలు, ఎన్ఆర్ఐ గొర్రెపాటి రంగనాథ్ బాబు చల్లపల్లిలో నిర్వహిస్తున్న విద్యాసంస్థల బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేవారని తెలిపారు. మృదు స్వభావి, తక్కువగా మాట్లాడేవారని, ఆయన కాలం చేయటం చాలా బాధకరమన్నారు. సమాజానికి మంచి చేసిన వారిని ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారన్నారు. అనేక మంది విద్యార్థులు ఉన్నత స్థితికి ఎదగటానికి రంగనాథబాబు సహకారంతో చంద్రశేఖరరావు ప్రముఖ పాత్ర పోషించారన్నారు. ధన్యజీవిగా ఆయన ప్రజలందరికీ గుర్తుంటారని, ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ- కార్యక్రమంలో ఎన్ఆర్ఐ గొర్రెపాటి రంగనాథ్ బాబు, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## 100మంది మైనార్టీ యువత టీడీపీలో చేరిక




**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్:** మొగల్రాజపురం టిడిపి బోండా ఉమా నివాసం వద్ద టిడిపి పొలిట్ బ్యూరోసభ్యులు, సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు సమక్షంలో సోమవారం పెద్దఎత్తున 100మంది మైనార్టీ యువత మైనార్టీ నాయకుడు షేక్ దస్తగిరి నేతృత్వంలో అమీర్ జానీ, ఇబ్రహీం, గఫూర్ ,భాషా, రఫీ, మస్తాన్ తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బోండా ఉమ వారికి కండువాలు కప్పి,పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బోండా ఉమా మాట్లాడుతూ ఈరోజు యువతకు విద్య, ఉపాధి అవకాశాలు ప్రపంచ వ్యాప్తంగా కల్పించినతెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు 2014 -19 కాలంలో మైనారిటీలకు చేసిన మంచిని గుర్తించి, ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచ వ్యాప్తంగా తెచ్చిన గుర్తింపును తెలుసుకొని పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ వైపు ఆకర్షితులు అవుతున్నారని, ఇందులో భాగంగా ఈరోజు సుమారు సెంట్రల్ నియోజకవర్గంలోని మైనార్టీ యువత 100 మంది తెలుగుదేశం పార్టీలో చేరారని, ఇక ముందు కూడా ఈ చేరికలు పెద్ద ఎత్తున ఉంటాయని తెలిపారు. మైనార్టీలకు మంచి చేసిన పార్టీ ఏదన్న ఉంటే,అది తెలుగుదేశం పార్టీ అని,తెలుగుదేశం పార్టీ హయాంలో దుల్హన్ పథకం ద్వారా ఎంతోమంది పేద మైనారిటీ పిల్లలకు వివాహానికి సహాయం అందించామని, దుకాణ్ మకాన్ ద్వారా వ్యాపారస్తులకు సబ్సిడీ రుణాల అందించామని, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించామని, ఇమాములకు మౌజాన్లకు వేతనాలు ఇచ్చామని, అనేక మసీదులు రంజాన్ మాసంలో మరమ్మతులకు కోట్ల రూపాయల నిధులు విడుదల చేశామని, ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండగ సందర్భంగా రంజాన్ తోఫా అందించామని, వీటిలో ఏ ఒక్క పథకం అయినా జగన్మోహన్ రెడ్డి అందించారా అని ప్రశ్నించారు. మాట మాట్లాడితే నా మైనార్టీలు అని చెప్పుకునే జగన్మోహన్ రెడ్డి, ఈ ఐదు సంవత్సరాల కాలంలో మైనారిటీలకు ఏమి చేశారో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. 100 మంది మైనారిటీ యువత తన సమక్షంలో తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్న సందర్భంగా వారందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు ఈ సైకో సీఎంని దించవలసిన అవసరం ఉందని, ప్రజలు, ప్రతిపక్షాలు, మేధావులు, విద్యార్థులు కలిసికట్టుగా పనిచేయాలని, పార్టీలకు అతీతంగా ఈరోజు చంద్రబాబు నాయుడుకి మద్దతు ఇవ్వటం చూస్తుంటే, ఈ ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుందని తెలిపారు. చంద్రబాబు నాయుడు విధానాలతోనే తాము ఇంత ఉన్నత స్థితికి ఎదిగామని చెబుతారని, అందుకని ఈరోజు చంద్రబాబు అక్రమ అరెస్టు తర్వాత దేశ, విదేశాలలో ఎప్పుడూ రాని విధముగా, ఐటీ ఉద్యోగులు రోడ్డు మీదకు వస్తున్నారని, ఇది చూచి అయినా ప్రభుత్వం సిగ్గుపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, ఘంటా కృష్ణ మోహన్, సెంట్రల్ నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు అన్వర్, సెంట్రల్ ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు బాజీ,పైడి శ్రీను తదితరు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి నివారణకు చేయి చేయి కలుపుదాం.



**విజయవాడ మేజర్ న్యూస్ :** కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతీ ఒక్కరిని గుర్తించి వైద్య సహాయం అందించడం ద్వారా "కుష్టు" వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు చేయి చేయి కలుపుదామని జిల్లా కలెక్టర్ డిల్లీరావు అన్నారు. కుష్టు వ్యాధి నివారణ అవగాహనకు నిర్వహించే "స్పర్శ" కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ రూపొందించిన పోస్టర్లను, కరపత్రాలను సోమవారం స్థానిక శ్రీ పింగళి వెంకయ్య స్పందన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డిల్లీరావు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి నివారణకు ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అవసరమైన అన్ని చర్యలను తీసుకోవడం జరుగుతుందన్నారు. కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న రోగులను ముందుగానే గుర్తించి సకాలంలో వైద్య సహాయం అందించ గలిగితే వ్యాధిని త్వరితగతిన నివారించవచ్చునన్నారు. కుష్టు వ్యాధి లక్షణాల పై అవగాహన కల్పించేందుకు జనవరి 30వ తేది నుండి ఫిబ్రవరి 13వ తేది వరకు జిల్లాలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. చర్మంపై స్పర్శ లేని మచ్చలు, చెవులు, వీపు, ఎదపై నొప్పి లేని బొడిపెలు, కనుబొమ్మలు రెప్పల వెంట్రుకలు రాలిపోవడం, కనురెప్పలు మూతపడకపోవడం, ముక్కు దిబ్బడ, ముక్కు నుండి రక్తం కారడం, కాళ్ళు, చేతులు తిమ్మిర్లు, అరికాళ్ళు, అరిచేతులలో స్పర్శ కోల్పోవడం, చల్లని లేదా వేడి వస్తువులను గుర్తించలేకపోవడం, చేతుల నుండి వస్తువులు జారిపోవడం, చేతివేళ్ళు, కాళ్ళ వేళ్ళు వంకర్లు తిరిగి అంగవైకల్యం లక్షణాలు కలిగిన వారిని గుర్తించి వారికి సమీపంలోని వైద్య ఆరోగ్య కేంద్రంలో పరీక్షించి వ్యాధి నిర్ధారణ చేసేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లు కుష్టు వ్యాధి లక్షణాలున్న వారిని గుర్తించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. కుష్టు వ్యాధి గ్రస్తులకు ఆరోగ్య కేంద్రాలలోని ఆరోగ్య కార్యకర్త వద్ద యండిటి మందులను అందుబా టులో ఉంచి ఉచితంగా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. కుష్టు వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సిబ్బందితో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఉద్యోగులు, స్థానిక ప్రజాప్రతినిధులు చేయి చేయి కలిపి భాగస్వామ్యులై స్పర్శ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డిల్లీరావు అన్నారు.

పోస్టర్లు, కరపత్రాల విడుదల కార్యక్రమంలో జిల్లా లెప్రసి ఎయిడ్స్ టి.బి అధికారిణి జె. ఉషారాణి పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ జి. వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి యం. రజినీ కుమారి, తదితరులు ఉన్నారు.

# అర్జీదారుని సమస్యలను వ్యక్తిగత సమస్యగా భావించండి..



**తక్షణమే స్పందించి పరిష్కరించండి..**

**జిల్లాస్థాయి స్పందనలో 151 అర్జీలు నమోదు.**

**జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు**

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** స్పందన ద్వారా ప్రజల నుండి స్వీకరించిన ఆర్జీకి సంబంధించిన సమస్యలు వ్యక్తిగత సమస్యలుగా భావించి తక్షణమే పరిష్కరించాల్సిన భాధ్యత సంబంధిత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో భాగంగా సోమవారం నగరంలోని కలెక్టరేట్లోని పింగళి వెంకయ్య సమావేశం మందిరంలో స్పందన ద్వారా 151 ఆర్జీలను స్వీకరించడం జరిగిందని ఆర్జీలకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. స్వీకరించిన 151, ఆర్జీలలో రెవెన్యూ విభాగానికి సంబంధించి అత్యధికంగా 84, ఆర్జీలు ఉన్నాయన్నారు. పోలీస్ శాఖకు సంబంధించి 17, డిఆర్డిఏ 11, యంఏయుడి 9, హెల్త్ 6, విద్యా 4, బిసి వెల్ఫేర్ 3, విభిన్న ప్రతిభావంతులు 3, సోషల్ వెల్ఫేర్ 2, పంచాయతీరాజ్ 2, మార్కెటింగ్ 2, సర్వే సెటిల్‌మెంట్ 1, కో-ఆపరేటివ్ 1, హౌసింగ్ 1, ఇరిగేషన్ 1, ఏపిసిపిడిఇసిఎల్ 1, పశుసంవర్ధక 1, పౌర సరఫరాల 1, కాల్యుష నివారణ 1, అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. ప్రజల సమస్యలకు సంబంధించి ఆర్జీలకు ఆయా శాఖల అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డిల్లీరావు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ స్పందన కార్యక్రమంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ జి. వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి యం. రజిని కుమారి, డిఆర్డిఏ పిడి కె. శ్రీనివాస్‌రావు, ఐసిడిఎస్ పిడి జి. ఉమాదేవి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కె. విద్యాసాగర్, ఎల్‌డియం కె. ప్రియాంక, ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ జె సుమన్, తదితర జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# నాగరాజుకు బ్యాటరీతో నడిచే 3 చక్రాల బండి అందజేత




**మచిలీపట్నం, మేజర్‌న్యూస్:** చక్కెర వ్యాధి కారణంగా కాలు కోల్పోయిన నవీన్ మిట్టల్ కాలనీకి చెందిన నాగరాజుకు ఉపాధి అవకాశం కల్పించిన మన్నెం అనిల్, చలమలశెట్టి బాలాజీ. ఈ సందర్భంగా జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డంరాజు మాట్లాడుతూ చక్కెర వ్యాధి కారణంగా కాలును కోల్పోయినప్పటికీ చేతి సహాయంతో నడిచే మూడు చక్రాల బండి సహాయంగా వీధిలో తిరుగుతూ ఫెనాయిల్ అమ్ముతూ కుటుంబాన్ని పోషించుకునే నాగరాజు భార్య ఇద్దరు ఆడపిల్లలతో జీవనం సాగిస్తూ ఉండేవారని అన్నారు. ఒక కాలు కోల్పోయిన కారణంగా చేతితో నడిచే మూడుచక్రాల బండి నడపలేక కుటుంబ పోషణ కొరకు బిక్షాటన చేస్తున్ననాగరాజు పరిస్థితిని తెలుసుకున్న మన్నెం అనిల్, చలమలశెట్టి బాలాజీ మరి కొంతమంది దాతల సహకారం తో 40 వేల రూపాయలు విలువైన బ్యాటరీతో నడిచే 3 చక్రాల బండిని అందించారని తెలిపారు. మన్నెం అనిల్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవఅని కాలు కోల్పోయిన నాగరాజుకు దాతల సహకారంతో తన ఫినాయిల్ వ్యాపారం చేసుకునేందుకు వీలుగా బ్యాటరీతో నడిచే మూడు చక్రాల బండిని అందించామని తెలిపారు. చలమలశెట్టి బాలాజీ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ స్ఫూర్తిగా బండి రామకృష్ణ ఆదర్శంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని అందులో భాగంగా మన్నెం అనిల్ సహకారంతో నవీన్ మిటల్ కాలనీకి చెందిన నాగరాజుకు లియాచక జీవితం నుండి విముక్తి కలిగించి తన వ్యాపారం కొనసాగే విధంగా బ్యాటరీ తో నడిచే మూడు చక్రాల బండిని ఏర్పాటు చేయడం జరిగిందని బాలాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో విన్నకోట శ్రీకాంత్, త్రిపురారి తరుణ్, చలమలశెట్టి శ్రీనివాస్, పినిశెట్టివేణు,శాయనశివ,వడ్డీ చిరంజీవి,మోకారవి, తిరుమల శెట్టిరాజు,తోటరాజేష్, మన్నెం అనిల్ మిత్ర బృందం నవీన్ మిటల్ కాలనీ వాసులు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఈ దగా కోరు పరిపాలనను తరిమి కొడదాం



**కంచికచర్ల జనవరి 29 మేజర్ న్యూస్:** దగా కోరు పరిపాలనను తరిమి కొట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని నందిగామ మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య పిలుపునిచ్చారు మండల టిడిపి అధ్యక్షులు కోగంటి బాబు ఆధ్వర్యంలో కంచికచర్ల పట్టణ పరిధిలో గల10వ వార్డు నందు బాబు షూరిటీభవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తో కలిసి పాల్గొన్న సౌమ్య ఇంటింటికి తిరుగుతూ వైసిపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను అవినీతి అరాచకాలను ప్రజలకు వివరించారు చంద్రబాబు ప్రవేశపెట్టిన ఆరు వాగ్దానాల మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒక్క ఛాన్స్ ఒక్క ఛాన్స్ అంటూ ముఖ్య మంత్రి పీఠాన్ని ఎక్కి రాష్ట్ర ప్రజలను పాతాళానికి తొక్కారన్నారు. సుస్థిర పాలన అందించాల్సింది పోయి రాష్ట్రంలో వైఎస్ జగన్ దగా కోరుపరిపాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో టిడిపికి ఓట్లు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని ప్రజల కు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు, గుత్తారత్నం, గుఱ్రం రామకృష్ణ, టౌన్ పార్టీ అధ్యక్షులు వేమ వెంకట్రావు, తాడపనేని లక్ష్మణరావు, నన్నపనేని కోటేశ్వరరావు, టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు పంచాయతీ వార్డు మెంబర్లు గుత్తా ఓంకార్, గూడవల్లి గణేష్, అల్లడి కోటేశ్వరరావు ,బుడ్డి సూర్య ప్రకాష్ ,జనసేన నాయకులు నాయిని సతీష ,తోట ఓంకార్, పసుపులేటి శ్రీను, కోనా నరేష్, జిల్లా ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ బాణావత్ సుధాకర్, షేక్ బాజీ, కేబుల్ ప్రసాద్, గుత్తా రమేష్, బండారుపల్లి కోటి, జూలూరువిశ్వనాథ్, వనపర్తి వెంకటేశ్వరరావు, కొల్లి కొండ్ల మోహన్, కొమ్మన బోయిన రాజా, ప్రదీప్, ఫణి తదితర దేశం,జనసేన కార్యకర్తల నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీని తరిమి కొట్టేందుకు ప్రజలు సిద్ధం

### టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ఎన్నికలు ఎప్పుడు వస్తాయో ముఖ్యమంత్రి జగన్ ను తరిమి తరిమి కొడదామని ప్రజలు ఎదురుచూస్తున్నారని టీడీపీ పొలిట్బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర అన్నారు. చల్లపల్లి మండల జయహో బీసీ సదస్సు సోమవారం రాత్రి స్థానిక ఏటీఎం సెంటరులో జరిగింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, ప్రజల్లో నమ్మకం కోల్పోయిన జగన్ ప్రజలను మళ్లీ మోసం చేసేందుకు ఎత్తుగడలు వేస్తుంటాడనీ, మాయమాటలు చెప్పి అధికారంలోకి రావాలని చూస్తారనీ, బీసీలు.. ప్రజలు ఎవరూ మోసపోవద్దని సూచించారు. బలహీనవర్గాలకు స్వాతంత్ర్యం వచ్చింది ఎన్టీఆర్ టీడీపీని స్థాపించాకే అని తెలిపారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ నాయకత్వాలను అణిచివేసేందుకు జగన్ ప్రయత్నించాడన్నారు. ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఎటుపోతోందో ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలన్నారు. మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, టీడీపీ పెట్టిన తర్వాతే 24 శాతం రిజర్వేషన్తో బీసీలకు రాజ్యాధికారంలో వాటా లభించిందనీ, చంద్రబాబు మరో 10 శాతం పెంచి 34 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల్లో బీసీలకు మరింతగా ప్రాతినిధ్యం కల్పిస్తే, జగన్ వచ్చిన తర్వాత 10శాతం తగ్గించి 24 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహించారనీ ఇంతకంటే ఘోరం ఇంకోటి ఉండదని వాపోయారు. బీసీలు, ఎస్సీలపై వైసీపీ ప్రభుత్వంలో జరిగినన్ని అత్యాచారాలు, హత్యలు మరే ప్రభుత్వంలోనూ జరగలేదన్నారు. ఏ బీసీ, ఎస్సీ మంత్రి చేతులోనూ అధికారం లేదనీ,



అధికారం అంతా సకలశాఖా మంత్రి సజ్జల చేతిలోనే అని విమర్శించారు. మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు అధ్యక్షతన జరిగిన సదస్సులో టీడీపీ రాష్ట్ర నేతలు కొనకళ్ల బుల్లయ్య, బచ్చుల సుబ్రహ్మణ్యం, బొడ్డు వేణుగోపాలరావు, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు మండలి వెంకట్రామ్, నేతలు పైడిపాముల కృష్ణకుమారి, మోర్ల ప్రసాద్, లుక్కా పిచ్చియ్య, ఎ.పాండురంగారావు, ఉస్మాన్ షరీఫ్, మోర్ల జయలక్ష్మి, గొరిపర్తి వెంకటేశ్వరరావు, బొల్లా ఫణి, వెంకటేశ్వరరావు, బోలెం నాగమణి, పిట్టు వెంకటేశ్వరమ్మ, రాజులపాటి అంకమ్మ తదితరులు ప్రసంగించారు. ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, యార్లగడ్డ శ్రీనివాసరావు, మోర్ల శివ తదితర నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. తొలుత మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ బీసీ నేతలు, కార్యకర్తలతో కలిసి పురవీధుల్లో ర్యాలీగా సభావేదికకు వచ్చారు.

## వైసీపీ ప్రభుత్వం భూస్థాపనే లక్ష్యంగా జనసేన టీడీపీ



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** వైసీపీ ప్రభుత్వం భూస్థాపనే లక్ష్యంగా జనసేన టీడీపీ పని చేస్తాయని మచిలీపట్నం ఇన్చార్జి బండి రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తారని మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో తెలిపారు. మ్యానిఫెస్టో, ప్రచార అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టారని జనసేన, టీడీపీ కలవకూడదని చాలా మంది ఎదురు చూశారని ప్రయత్నాలు కూడా చేశారని అన్నారు. ఇరు పార్టీలు కలిసి పని చేస్తే ప్రజలకు, రాష్ట్రానికి మంచి జరుగుతుందని రాష్ట్ర పార్టీ నిర్ణయాన్ని అందరూ స్వాగతించాలని తెలిపారు. జనసేన, టిడిపి పొత్తులో ఉన్నందున పొత్తు ధర్మాన్ని పాటించాలని పొత్తులు,సీట్ల విషయం ఇరు పార్టీల అధినేతలు చర్చించుకుని నిర్ణయాలు ప్రకటిస్తారని తెలిపారు. సగం సగం సమాచారంతో ఎవరు మాట్లాడిన జనసేన టిడిపి శ్రేణులు స్పందించకుండా సమన్వయం పాటించాలని అన్నారు. జనసేన టిడిపి పొత్తులో భాగంగా అభ్యర్థి ఎవరైనా రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్ణయానికి కట్టుబడి పని చేయాలని జనసేన, టీడీపీ సంయుక్తంగా కలిసి సమావేశాలు పెట్టుకుని ముందుకు సాగుతామని వైసీపి విముక్త ఆంధ్రప్రదేశ్ కోసం మేమంతా కలిసి పని చేస్తామని రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డంరాజు, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్ జనసేన పార్టీ 8వ డివిజన్ ఇంచార్జ్ కర్రి మహేష్, 4వ డివిజన్ ఇంచార్జ్ పినిశెట్టి వేణు, కంచర్లపల్లి సీతయ్య, వినయ్ మణికంఠ జనసేన పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కుల గణన సర్వే కార్యక్రమం వేగవంతం చేయాలి

**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** జిల్లాలో కుల గణన సర్వే కార్యక్రమం వేగవంతం చేసి ఈనెల 30వ తేదీ నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్వో పెద్ది రోజా, జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి కులగణన, నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు, ధాన్యం సేకరణ, ఆడుదాం ఆంధ్ర, పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 85.94 శాతం కుల గణన సర్వే పూర్తయిందని, సర్వేను మరింత వేగవంతం చేసి మిగిలిన సర్వే ఈనెల 30వ తేదీ నాటికి పూర్తి చేయాలన్నారు. సర్వేలో తాడిగడప, మచిలీపట్నం, ఉయ్యూరు, పెడన ప్రాంతాల్లో సర్వే శాతం జిల్లా సరాసరితో పోలిస్తే కొంత తక్కువగా ఉందని ప్రత్యేక శ్రద్ధ వహించి ఆ ప్రాంతాల్లో సర్వేను పూర్తి చేయాలన్నారు. నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ కార్యక్రమం గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో ఈ నెల 30వ తేదీ నుండి మొదలవుతుందన్నారు. జిల్లాలో ఇప్ప టివరకు 71 వేల ఇంటి స్థలాలకు గాను 85 శాతం మ్యాపింగ్ జరిగిందని నూటికి నూరు శాతం పూర్తి చేయాలన్నారు. సోమవారం ట్రయల్ రన్ చేపట్టి డమ్మీ రిజిస్ట్రేషన్లు ఎలా జరుగుతుందో పరిశీలించాలన్నారు. ధాన్యం సేకరణలో భాగంగా గోనె సంచులు కొరత రాకుండా పర్యవేక్షించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎప్పటికప్పుడు తలెత్తే సమస్యలను అధిగమిం చాలని కలెక్టర్ సూచించారు. ఈనెల 30వ తేదీన నియోజకవర్గస్థాయిలో ఆడుదాం ఆంధ్ర ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు, 31వ తేదీన జిల్లాస్థాయిలో కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు సజావుగా చేపట్టాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపుల నిర్మాణం పూర్తయిందని, మరుగుదొడ్ల నిర్మాణం కూడా పూర్తి చేయాలని సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్లో ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.



## గడ్డమణుగులో...అభివృద్ధికి తొలిఅడుగు

**జి కొండూరు మేజర్ న్యూస్ :** తన శక్తి మేరకు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేస్తానని మాటిచ్చిన మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఆదిశగా అడుగులు వేస్తూనే ఉన్నారు. తనను గెలిపించిన మైలవరం నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడుతూనే వున్నారు. దీనికి నిదర్శనంగా నేడు జి.కొండూరు మండలంలోని గడ్డమణుగు గ్రామంలో జరిగిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాన్ని పేర్కొనవచ్చు గడ్డమణుగు గ్రామంలో దాదాపు కొన్ని దశాబ్దాల కాలంగా సరైన సౌకర్యాలతో గ్రామపంచాయతీ కార్యాలయం లేదు. ఓ చిన్న కమ్యూనిటీ హాల్లో పంచాయతీ కార్యాలయం, సచివాలయ కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు. ఆరోగ్య ఉప కేంద్రానికి భవనం కూడా లేదు. గడ్డమణుగులో వ్యవసాయంపై ఆధారపడి జీవించే కుటుంబాలు ఎక్కువ. లోయ ప్రాంతంలో ఎక్కువగా వ్యవసాయ భూములు ఉంటాయి. రైతులకు శిక్షణ ఇవ్వాలన్న ఏమైనా సమావేశంలో నిర్వహించుకోవాలన్న సరైన వసతి లేదు. గత పాలకులు ఏనాడు గడ్డమణుగు గ్రామంలో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టలేదుకానీ ఇక్కడ 2019లో గెలిచిన మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాత్రం పట్టుబట్టి గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపారు. ఫలితంగా గడ్డమణుగు గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, గ్రామీణ ఆరోగ్య కేంద్రం భవనాలు రూపు దాల్చాయి. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ అభిమాన నేత వసంత కృష్ణప్రసాద్ ఈ భవనాలను స్వయంగా ప్రారంభించడం పట్ల ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

**అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే వసంత**

జి.కొండూరు మండలం గడ్డమణుగు గ్రామంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సోమవారం పాల్గొన్నారు. గడ్డమణుగు గ్రామంలో రూ.43.60 లక్షల నిధులతో నిర్మించిన సచివాలయ భవనాన్ని, రూ.20.80 లక్షల నిధులతో నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ గ్రామీణ ఆరోగ్య కేంద్రం భవనాన్ని, రూ.23.94 లక్షల నిధులతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం భవనాన్ని జగనన్న కాలనీకి ప్రత్యేకంగా నిర్మించిన రహదారిని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే వసంతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. జి.కొండూరు-గంగినేని రహదారి అభివృద్ధి, మునగపాడు బైపాస్ రహదారి అభివృద్ధికి, ఇంకా నియోజకవర్గంలో పలు రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. సంక్షేమానికి తొలి ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో అభివృద్ధి పనులు కొన్ని వేగంగా జగరటం లేదన్నారు. దయచేసి ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు.

**స్థలదాతలకు ఘనసత్కారం :** గడ్డమణుగు గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాల భవనాలకు స్థలాన్ని వితరణ గావించిన స్థలదాతలు మాదల సాంబశివరావు, రాంబాబులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. వీరు ఇతరులకు స్ఫూర్తిదాయకమని అభినందించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాజీపడకుండా అభివృద్ధి పనులు పూర్తి



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** చెవుటూరు గ్రామంలో రూ.43.60 లక్షల నిధులతో నిర్మించిన సచివాలయ భవనాన్ని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సోమవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ పాలనా సౌలభ్యంతో పాటు ప్రజలకు ప్రభుత్వ సేవలను సత్వరం అందించాలనే ప్రధాన లక్ష్యంతో దేశంలో ఇప్పటి వరకు ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థను తెచ్చిందిఇందుకోసం గ్రామ సచివాలయ భవన నిర్మాణాలు ముమ్మరంగా చేపట్టింది. అవినీతికి కానీ, వివక్షతకు కానీ తావు లేని పరిపాలన ప్రజలకు చేరువ కావాలన్నదే ఏపీ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం. మైలవరం నియోజకవర్గంలో దాదాపు 200కి పైగా భవన నిర్మాణాలు పూర్తి చేసి గ్రామాలకు, పట్టణాలకు శాశ్వత ఆస్తులు కూడబెట్టాం. అభివృద్ధి పనుల విషయంలో ఎక్కడా రాజీ పడలేదుమారుమూల గ్రామీణ ప్రాంతాల్లో కూడా గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దాదాపుగా 536 సేవలను అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రతిపనికి సుదూర ప్రాంతాల్లో ఉండే మండల కార్యాలయాలకు వెళ్ళకుండా సచివాలయాల్లోనే సేవలు లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల ప్రజల విలువైన సమయం, సొమ్ము ఆదా అవుతుంది. జవాబుదారీతనంతో కూడిన సేవలు లభ్యమవుతున్నాయి." అని పేర్కొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.